



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ



RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 12, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


# సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరం



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- వ్యవసాయంలో ఎరువులు, రసాయనాల వాడకం తగ్గించాలి
- సేంద్రియ మార్కెట్ ఏర్పాటుపై విస్తృత ప్రచారం కల్పించాలి
- సేంద్రియ మార్కెట్ నందు ప్లాస్టిక్ వాడకం నిషేధం.
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి సీసీ రోడ్లు, డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన,
- సేంద్రియ మార్కెట్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత ఖమ్మం:**

సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

మంత్రి, శుక్రవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో ముందుగా పర్యటించి మున్సిపల్ సాధారణ నిధులు 39.25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం 54వ డివిజన్ విడిఓస్ కాలనీలో ఏర్పాటు చేసిన సేంద్రీయ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రసాయనాలు, పురుగుల మందు వాడకుండా సహజ వనరులను ఉపయోగించి సాగు చేసిన ఆహారపు ధాన్యాలు, పప్పు దినుసులు,

# భూ తాపాన్ని తగ్గించేందుకు త్రిముఖ వ్యూహం

- రాజ్‌భవన్, జేఎన్‌టీయూలలో ఇంధన ఆడిట్
- 16 ఉపకరణాల వినియోగం తప్పనిసరి
- అన్ని విభాగాల ప్రత్యక్ష ప్రమేయం
- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ




**అక్షర విజేత, హైదరాబాద్:**

పెరుగుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో భూ తాపాన్ని తగ్గించేందుకు దేశ ప్రధాని పిలుపుమేరకు త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. బీఈఈ దక్షిణ భారత ప్రాంతీయ మీడియా సలహాదారు ఎ. చంద్ర శేఖర రెడ్డి, ఈఈఎస్ఎల్ సీనియర్ అధికారులతో కలిసి శుక్రవారం ఇంధన సామర్థ్య రంగంలో కీలక పరిణామాలపై గవర్నర్‌ను కలిసి వివరించారు. ఈసందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి ప్రభుత్వాలతోపాటు ప్రజలు కూడా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ విధానం ఆర్థిక, పర్యావరణంతోపాటు సమాజానికి గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందని నొక్కి చెప్పారు. వాతావరణ చర్యలపై ప్రపంచ సమాజాన్ని ఏకం చేసే దేశీయంగా, అంతర్జాతీయంగా ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.



# హైదరాబాద్‌లో జింక మాంసం కలకలం..

**అక్షర విజేత, హైదరాబాద్:**

మన దేశంలో జంక మాసం నిషేధం. అమ్మకూడదు.. తినకూడదు. ఇదీ జాతీయ రూల్. అలాంటిది ఇప్పుడు జింక మాంసం చాలా ఈజీగా దొరుకుతుంది. జింకను వేటాడకూదని అవగాహన కల్పించినా యదేచ్ఛగా చంపుతున్నారు. అనంతరం అమ్ముకుంటున్నారు. డబ్బుల కోసం అడవి జంతువును వేటాడుతున్నారు. ఈ ఘటనలో హైదరాబాద్ నడిబొడ్డులో జరిగింది. టోలిచౌకికి చెందిన సిరాజ్, వసీమ్ చార్మినార్ చౌక్ వద్దకు వెళ్లారు. ఓ వ్యక్తి వద్ద జింక మాసం కొనుగోలు చేశారు.

# తుది శ్వాస వరకు ప్రజా సేవలోనే



# ముంబైలో టెస్లా తొలి షోరూం

**అక్షర విజేత, హైదరాబాద్:**

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. మరో నాలుగు రోజుల్లో అంటే జులై 15న టెస్లా భారత్‌లో తొలి షోరూంను అఫీషియల్‌గా లాంఛ్ చేయనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ముంబై జియో వరల్డ్‌లో ఈ షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే టెస్లా సంస్థ వై మోడల్ కార్లను చైనాలోని షాంఘై నగరంలో గల తమ ఫ్యాక్టరీ నుంచి తీసుకొచ్చినట్లు సమాచారం. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ షో రూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని సదరు నివేదికలు వెల్లడించాయి.




# ఆదివాసీల సాంప్రదాయాలు దెబ్బ తినకుండా ఘనంగా ఏర్పాట్లు

- సమ్మక్క, సారలమ్మ ఘన కీర్తినీ ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయడానికి ఏర్పాటు.
- జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు
- కలగకుండా చర్యలు తీసుకుంటాం.
- శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



# సంకల్ప్ అనేది మన సంకల్పం

**ప్రతి చర్య వెనుక ఉద్దేశం ఉండాలి.**
**మార్పు అనేది సంకల్పంతోనే సాధ్యం అవుతుంది.**
**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

సంకల్ప్ అనేది మన సంకల్పం – ప్రతి చర్య వెనుక ఉద్దేశం ఉండాలి. మార్పు అనేది సంకల్పంతోనే సాధ్యం అవుతుంది సంకల్ప్ ద్వారా, కెఫిన్‌టెక్ సమాజంలో దీర్ఘకాలిక మార్పుకు దారితీస్తూ, వంచిత సముదాయాల భవిష్యత్తును మార్చేందుకు కట్టుబడి ఉంది అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహంలో కెఫిన్ టెక్ వారి సహకారంతో సి ఎస్ ఆర్ నిధులతో 1 కోటి 10 లక్షల వ్యయంతో చేపట్టిన పలు పనులను

# హైదరాబాద్‌లో జింక మాంసం కలకలం..



దీంతో ఈ సమాచారం పోలీసులకు అందించారు. రంగంలోకి దిగిన టీమ్.. సిరాజ్, వసీమ్‌ను అదుపులోకి తీసుకున్నారు. 'ఎవరి వద్ద కొనుగోలు చేశారు. జింకను ఎక్కడ పట్టుకొచ్చారు.' అనే కోణంలో విచారణ చేపట్టారు. అయితే జింకమాసం విక్రయం వెనుక పెద్ద నెట్ వర్కే ఉన్నట్లు తెలుస్తోంది. ఎప్పటి నుంచో ఈ దందా జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ దందా వెనక ఎవరున్నారో కనిపెట్టి మిగిలిన జింకల ప్రాణాలను కాపాడాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

# ముంబైలో టెస్లా తొలి షోరూం

ఈ షోరూం కోసం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ అద్దెకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారని తెలిసింది. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసినట్లు సమాచారం.

# తుది శ్వాస వరకు ప్రజా సేవలోనే

## ఎమ్మెల్యే రాజాసింగ్

**అక్షర విజేత, హైదరాబాద్:**

పదవుల కోసం తాను ఈ నిర్ణయం తీసుకోలేదని, తుది శ్వాస వరకు సమాజ సేవలో నిమగ్నమవుతానని, హిందూ సమాజం హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని ఎమ్మెల్యే రాజాసింగ అన్నారు..బీజేపీ అధిష్ఠానం తన రాజీనామాను ఆమోదించిన అనంతరం 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, సుమారు 11 సంవత్సరాల క్రితం ఇదే రోజున తాను బీజేపీలో చేరిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో పాటు హిందువుల హక్కుల పరిరక్షణ కోసం తాను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఆ తరువాత బీజేపీ తనపై నమ్మకంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నుండి మూడుసార్లు ఎమ్మెల్యే టిక్కెట్టును ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచిన బీజేపీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

తన రాజీనామాను బీజేపీ అధిష్ఠానం ఆమోదించిందని ఆయన తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో లక్షలాది మంది బీజేపీ కార్యకర్తలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు. తాను పదవి కోసం, అధికారం కోసం లేదా వ్యక్తిగత కారణాల కోసం రాజీనామా చేయలేదని రాజాసింగ్ స్పష్టం చేశారు. హిందుత్వ సేవ కోసమే తాను జన్మించానని, తుది శ్వాస వరకు హిందుత్వం కోసం పాటుపడతానని ఆయన పేర్కొన్నారు. హిందుత్వం, జాతీయవాదం, సనాతన ధర్మ పరిరక్షణకు తాను ఎల్లప్పుడు చిత్తశుద్ధితో పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ఆదివాసీల సాంప్రదాయాలు దెబ్బ తినకుండా ఘనంగా ఏర్పాట్లు



**అక్షర విజేత ములుగు ప్రతినిధి :**

వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న శ్రీ సమ్మక్క, సారలమ్మ మహా మేడారం జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేస్తామని, ఆదివాసి సాంప్రదాయాలు దెబ్బ తినకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ లతో కలిసి ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించు కోగా గిరిజన పూజారులు డోలు వాయిద్యాల మధ్య ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న గణ కీర్తిలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. వేల సంవత్సరాల పాటు నిలిచిపోయేలా సమ్మక్క సారలమ్మ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఇప్పటికే జాతరలో శ్వాశత పనులు జరుగుతుండగా మరో 112 కోట్ల రూపాయలతో సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వానికి అంచనాలు తయారు చేసి నివేదిక సమర్పించడం జరిగిందని అన్నారు. మేడా రం మహా జాతరను విజయవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, జాతరకు కావలసిన నిధులను వెంటనే మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. క్యూ లైన్ విస్తరణ పనులు కొనసాగుతు న్నాయని, జాతర విజయ వంతానికి జిల్లా యంత్రా ంగం ముందస్తు ప్రణాళికతో సమన్వయంగా ముందుకు సాగాలని సూచించారు. జంపన్న వాగుపై ఇరువైపులా భక్తులు సేద తీరడానికి అహ్లాదకరంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తు న్నామని, గిరిజన పూజారుల సాంప్రదాయానికి విగాధ కలగకుండా పూజార్ల ఆలోచన విధానంతోనే ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ తాపాన్ని తగ్గించేందుకు త్రిముఖ వ్యూహం

ఇందులో భాగంగా పలు కీలక రంగాలలో సమన్వయంతో కూడిన ప్రయత్నాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

**అన్ని విభాగాల ప్రత్యక్ష ప్రమేయం**

పునరుత్పాదక విద్యుత్‌ని ప్రోత్సహించడం, ఇంధన సామర్థ్య చర్యలను వేగవంతం చేయడంలో విద్యుత్, రవాణా, భవనాలు, గ్రామీణ మరియు పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, చిన్న , మధ్య తరహా సంస్థలు (ఎస్‌ఎంఈ) సహా అన్ని సంబంధిత విభాగాల ప్రమేయం అవసరమన్నారు. వాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించడంలో ఇంధన సామర్థ్యం మాత్రమే 40 శాతం కంటే ఎక్కువ దోహదపడుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఈరంగంలో ప్రపంచ ఉత్తమ పద్ధతులతోపాటు క్లీన్ టెక్నాలజీలను అమలు చేయడంలో పూర్తిస్థాయి మద్దతు ఇచ్చినందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ), ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్), పర్యావరణ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖల సమిష్టి ప్రయత్నాలను గవర్నర్ ప్రశంసించారు. సోలార్ ఎనర్జీని వినియోగించడంలో మహిళలను భాగస్వామ్యం చేయడానికి తెలంగాణ ప్రభుత్వ చొరవలను కూడా ఆయన ప్రశంసించారు.

**16 ఉపకరణాల వినియోగం తప్పనిసరి**

ఈ సందర్భంగా బీఈఈ దక్షిణ భారత దేశ మీడియా సలహాదారు ఏ చంద్రశేఖర రెడ్డి ఇంధన సామర్థ్య చర్యలను ప్రోత్సహించడంలో భాగంగా బీఈఈ ప్రమాణాలు మరియు లేబులింగ్ (ఎస్ అండ్ ఎల్) కార్యక్రమం పరిధిని గవర్నర్‌కు వివరించారు, వీటిలో 39 ఉపకరణాల వినియోగం ఉండగా వాటిలో 16 తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. వీటిలో ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్లు మొదలైనవి ఉంటాయని తెలిపారు. భారతదేశ ఇంధన సామర్థ్యానికి సంబంధించిన కార్బన్ ఉద్గారాల తగ్గింపులలో 60 శాతం దోహదపడుతుందన్నారు. ఎస్ అండ్ ఎల్ కార్యక్రమం ద్వారా 2030 నాటికి 1 బిలియన్ టన్నుల ఉద్గారాలను తగ్గించాలనే దేశ వ్యాప్త లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని వివరించారు.

**రాజ్‌భవన్, జేఎన్‌టీయూలలో ఇంధన ఆడిట్**

క్షేత్ర స్థాయిలో ఇంధన సామర్థ్య చర్యల ప్రాముఖ్యతను గుర్తించిన గవర్నర్ ఈఈఎస్ఎల్ ద్వారా రాజ్ భవన్, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) లలో సమగ్ర ఇంధన ఆడిట్ నిర్వహించాలని సిఫార్సు చేశారు, వాటిని మోడల్ ఇంధన-సమర్థవంతమైన క్యాంపస్‌లుగా మార్చే సాధ్యాసాధ్యాలను అంచనా వేయాలని సిఫార్సు చేశారు. ఇది కేవలం ప్రణాళిక కాదు %-% చర్య తీసుకోవాల్సిన సమయం అంటూ ఆయన నొక్కి చెప్పారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్‌గా తయారుచేసేందుకు ఇంధన సామర్థ్య అధికారలు ముందుండి నడిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఈఈఎస్ఎల్ సీనియర్ అధికారులు ఆదేశ్ సక్సేనా (జీఎం), జయ ప్రకాష్ వుడుటలు రాజ్‌భవన్‌తోపాటు జేఎన్‌టీయూలో పక్షం రోజుల్లో ఇంధన ఆడిట్ నివేదికను పూర్తి చేస్తామని గవర్నర్‌కు హామీ ఇచ్చారు.

**వాతావరణ రోడ్‌మ్యాప్‌లో భాగంగా గవర్నర్ ప్రతిపాదించినవి ఇవే:**

2047 నాటికి తెలంగాణ పచ్చదనాన్ని 50 శాతానికి పెంచాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో అటవీ మరియు పర్యావరణ శాఖ నేతృత్వంలో చెట్టు నాటే కార్యక్రమాలను ముమ్మరం చేయడం.

ఇంధన పరిరక్షణ, స్థిరమైన ఇంధన పద్ధతులను ప్రోత్సహించడానికి పాఠశాలలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల ద్వారా పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం. అందులో మహిళలు, విద్యార్థులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్టేక్ హోల్డర్స్‌కు సామూహికంగా అవగాహన కల్పించడం. ఇంధన-సమర్థవంతమైన సాంకేతికతల విధానాలను కింది స్థాయి వరకూ అమలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టడం.

# సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరం






కల్తీలేని పండ్లు, కూరగాయలు వినియోగదారులకు తక్కువ ధరలకు ఒకేచోట అందుబాటులో ఉంచడం కోసం మన రాష్ట్రంలోనే మొదటిసారిగా ఖమ్మం జిల్లాలో సేంద్రియ మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పర్యావరణ సంరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన సేంద్రియ రైతు మార్కెట్ నందు ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధించామని, ఇక్కడ జూట్ కవర్లు, బట్ట సంచులు అమ్మడానికి మహిళా సమాఖ్య కొరకు ఒక స్టాల్ కేటాయించామని అన్నారు. రసాయనాలు, పురుగుల మందు వాడకపోవడం వల్ల సాగు ఖర్చు చాలా తగ్గుతుందని, వాతావరణం, భూగర్భ జలాల కాలుష్యం నుంచి కాపాడుతామని, అందరికీ ఆరోగ్యకరమైన పోషకాలు కలిగిన ఆహారం అందుతుందని అన్నారు. మన పూర్వీకులు సేంద్రియ సాగు ఉత్పత్తి పంటలు తినడం వల్ల చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉన్నారని మంత్రి అన్నారు. వ్యవసాయ దిగుబడి పెంచాలని రసాయనాలు, ఎరువుల వాడకం పెరగడం వల్ల ఉత్పత్తి చేసే పంటలలో నాణ్యత తగ్గి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా ఎరువులు, రసాయనాలను తెలంగాణ వాడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, ఎరువుల వాడకం మనం చాలా తగ్గించాలని ఆ దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో సేంద్రీయ ఆహార పదార్థాలకు డిమాండ్ గణనీయంగా పెరిగిందని అన్నారు. ఎరువులు, రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేసి ఉత్పత్తి చేసిన పంటలను నేరుగా మార్కెట్లో వినియోగదారులకు అమ్ముకోవడం ద్వారా రైతులకు అధిక లాభం లభిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ఎకరానికి 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. అంతర పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, వాతావరణ మార్పులు, వరదల బాధ, కోతుల బాధ ఈ పంటకు ఉండదని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండే పంటలను మనం సాగు చేయాలని అన్నారు. సేంద్రియ సాగు చేసే రైతులకు అవసరమైన సంపూర్ణ సహకారం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే ఆహార పదార్థాలు కూడా ఇక్కడ విక్రయం జరిగేలా చూడాలని అన్నారు. దేశం మొత్తం మన రాష్ట్రంలో పండించిన పంట ఎగుమతి జరిగేలా చూడాలని అన్నారు. రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని, మట్టికి తగిన విధంగా సాగు చేయాలని, అనవసర మందులు రసాయనాలు వాడవద్దని మంత్రి సూచించారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ మంత్రి చొరవ కారణంగా ఖమ్మం నగరంలో సేంద్రియ రైతు బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మూసివేసిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రియ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు నేరుగా సేంద్రియ మార్కెట్ నందు రసాయనాలు, పురుగుల మందులు వాడకుండా పండించిన పంటను అమ్ముకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామని అన్నారు. నగరంలో మొక్కలను నాటడం ద్వారా పచ్చని ఖమ్మం సాధ్యమవుతుందని, అదే విధంగా ప్రజలు సేంద్రియ మార్కెట్ నుంచి కొనుగోలు చేసి వాడటం వల్ల మంచి ఆరోగ్యం పొందుతారని, ఇక్కడ టీ, కాఫీ నుంచి కూరగాయల వరకు అన్ని అవసరమైనవి దొరుకుతాయని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ కార్పోరేషన్ లో గత సంవత్సరం కాలంగా మూతబడిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రీయ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. సేంద్రియ పద్ధతులలో సాగుచేసే రైతులను ప్రోత్సహించేందుకు ఈ మార్కెట్ ఉపయోగ పడుతుందని అన్నారు. కార్పొరేటర్లు కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల ద్వారా సేంద్రీయ మార్కెట్ ఏర్పాటుపై ప్రజలకు తెలిసేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. సేంద్రియ మార్కెట్ లో నాణ్యమైన ఆహార పదార్థాలు దొరుకుతాయనే విశ్వాసం ప్రజలలో కల్పించాలని అన్నారు. సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసే రైతులు నేరుగా ఇక్కడ వచ్చి పంటలను అమ్ముకోవచ్చని, ఈ మార్కెట్ వల్ల వినియోగదారులకు సరసమైన ధరలకు పదార్థాలు దొరకడంతో పాటు రైతులకు కూడా మంచి లాభం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు, కార్పొరేటర్లు, ముత్తగూడెం సేంద్రీయ రైతు రామిరెడ్డి, కోయచలక సేంద్రీయ రైతు రామారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప్ అనేది మన సంకల్పం



శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ ఆడది అంటే అబల కాదు సబల అనే పదానికి విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి ఒక ఉన్నత స్థానాన్ని సాధించి చూపించాలని, విద్యార్థులు విద్యాదశలో ఎదురయ్యే సమస్యలను పెద్ద సమస్యలుగా భావించి మానసిక ఆందోళనకు గురి కావద్దని, విద్యార్థినీలు సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలని, స్థానిక పోలీసు వారు చెప్పినట్లుగా ఏదైనా సమస్య ఉంటే వారి దృష్టికి తీసుకెళ్లాలని, విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ఈ పాఠశాలకు కోటి పది లక్షలతో కెఫిన్ టెక్ వారి సహకారంతో అభివృద్ధి పనులు చేయించడం మంచి సూచికమని ఈరోజు విద్యా వ్యవస్థలోనే చెప్పుకోదగ్గరోజని అన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కెఫిన్ టెక్ సంస్థ ఎండీ సీఈఓ శ్రీకాంత్ మాట్లాడుతూ నాదెళ్ల నేతృత్వంలో కెఫిన్ టెక్ ఇప్పటికే 1.1 కోట్ల పైగా వెచ్చించి ఇబ్రహీంపట్నం లోని గిరిజన బాలికల వసతి గృహాన్ని సమగ్రంగా పునరుద్ధరించింది. ఈ పనుల్లో భద్రతా సదుపాయాలు, శానిటేషన్, విద్యార్థుల జీవన ప్రమాణాల మెరుగుదల వంటి అంశాలు ఉన్నాయి, దీని ద్వారా 150 మందికిపైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూరింది. ఈ కార్యక్రమం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి భూపతి గళ్ళ మైపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మంకాల కర్ణాకర్, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కెఫిన్ టెక్ సంస్థ హెచ్‌ఆర్ సంజయ్ పుత్రన్, వైస్ ప్రెసిడెంట్స్ సురేష్ బాబు, శారద్, అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు రూపం బోనాలు పండగ

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





అక్రర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

వినాయక్ నగర్ లక్ష్మి సిల్క్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సమాజంలో సౌభాగ్యం, శాంతి, సమృద్ధిని కలగజేయాలనే భావనతో గ్రామదేవతకు బోనాలు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశడమాసంలో ప్రజలందరు భక్తి శ్రద్దలతో బోనం చేసి అమ్మవారిని కొలిస్తే స్వయంగా అమ్మవారే తమ ఇంటికి వస్తుందని భక్తులందరు నమ్మకంగా భావిస్తారని అన్నారు. అమ్మ దయతో సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని పూజించడం జరుగుతుందని అన్నారు. నగర ప్రజలందరు అష్ట ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలియజేసారు. మహాలక్ష్మినగర్ వాసులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా పండుగను నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, డప్పుల శబ్దంతో, పాటలతో, కోలాటాలతో ప్రదర్శనలు ఇస్తూ సంబరాలను మరింత భక్తిమయంగా, శోభాయమానంగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య, లింగం, లక్ష్మి సిల్క్స్ షాపింగ్ మాల్ అధినేత శీతల్ తో పాటు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, పార్షి రాజు, అల్లాడి రాజు, భోగ గంగాధర్, ఆనంద్, శివునూరి భాస్కర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుల సమావేశం



అక్షర విజేత: చిగురుమామిడి:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు సమిష్టితో పనిచేసి మండలంలో పార్టీ సత్తా చూపించాలని మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య అన్నారు. శుక్రవారం బొమ్మనపల్లి లో మండలంలోని అన్ని గ్రామశాఖ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మఠం శివప్రసాద్, యాల్ల జనార్ధన్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, గీట్ల తిరుపతి రెడ్డి, బోయిని రమేష్, ఎస్ కే సిరాజ్ పాషా, సన్నీళ్ల మల్లేశం, కలువల సంపత్ రెడ్డి, ఏంద్ర నారాయణ, కొమ్ము కొమురయ్య, రావుల వెంకన్న, పిల్లి వేణు, కత్తుల రమేష్, బిల్లా వెంకట్ రెడ్డి, తోడేటి శ్రీనివాస్, శ్యామకూర సంపత్ రెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ముదిమాణిక్యంలో రక్తదాన శిబిరం

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు



అక్షర విజేత: చిగురుమామిడి:

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొనికరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యం లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించారు. ఇందులో 11 మంది బిజెపి కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. మండలంలో బండి సంజయ్ అనేక నిధులు తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ఇబ్బందులు లేకుండా విద్యను అభ్యసించాలానే ఉద్దేశ్యం తో పార్లమెంట్ పరిధిలో ఉన్న పదవ తరగతి విద్యార్థులకు సైకిల్స్ అందజేశారన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు అచ్చ రవీందర్ , ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య , ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గర్దాస్ సతీష్, ముదిమాణిక్యం పాల డైరీ అధ్యక్షులు బండి ఆదిరెడ్డి, కొమిరే రాజయ్య ,బుధార్తి మహేందర్, పున్నం రాజా లింగం, జూపాక రాకేష్, పేసరీ హరీష్ ,సిద్దంకి అనీల్, పైడిపల్లి తిరుపతి, మిడిదొడ్డి ప్రశాంత్, పెంటం కళ్యాణ్, ముసాపురి రాజేష్, బైరి రాజశేఖర్, కొయ్యడ ఉదయ్ ,బుస చందు ,కయ్యం రజినీకాంత్ పైసా కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి!



అక్షర విజేత ఆత్మకూర్, హనుమకొండ

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పరకాల ఎంఎల్ఏ రేవూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణ నందు వన మహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఏ గ్రామంలోనైతే ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేస్తే ఆ గ్రామాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేస్తానని అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఎంత తొందరగా పూర్తి చేసుకుంటే ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చూడాలని, ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు.



## అంత్య క్రియలకు ఆర్థిక సాయం...

ఆపదలో ఉన్నవారికీ నేనున్నానని
అండగ నిలుస్తున్న దేవస్థాన అర్చకుడు దేవర వినోద్ స్వామి



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలం ఇందిరానగర్ గ్రామంలో దుర్గం సుగుణ అనే వికలాంగురాలు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది విషయం తెలుసుకున్న శ్రీ కనకదుర్గ దేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థాన ప్రధాన అర్చకులు దేవర వినోద్ స్వామి వారి కుటుంబానికి అంతక్రియల నిమిత్తం ఐదువేల రూపాయల నగదు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు దీనితోపాటు వారికి కావలసిన నిత్యవసర సరుకులు భోజన వసతిని కల్పించి ఆపదలో ఉన్న వారికి ఆపన్నా హస్తం అందించాడు దుర్గం జిమ్మాజీ సుగుణ దంపతులు ఇద్దరు వికలాంగులు గతంలో వీరి కూతురు దుర్గం మాన్విత కు వివాహం కుదరడంతో వీరి ఆర్థిక పరిస్థితి బాగా లేనందున దేవర వినోద్ స్వామికి కుటుంబీకులు విషయం తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఆయన జిమ్మాజీ సుగుణల కూతురు వివాహానికి కావలసిన నగదు మంగళ సూత్రం మట్టెలు పట్టు వస్త్రాలు నిత్యవసర సరుకులను అందించి దగ్గరుండి ఆమె వివాహం జరిపించారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామంలో ఎవరు చనిపోయినా దహన సంస్కారాలకు దేవస్థానం నుండి 5000/- రూపాయలు నగదు నిత్యావసర సరుకులు అందిస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ఆదుకుంటున్న దేవర వినోద్ స్వామి సేవలను పలువురు కొనియాడుతూ ఆయనను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షుడు మోడెమ్ తిరుపతి గౌడ్ దుర్గం తిరుపతి గ్రామస్తులు ఉన్నారు.

## హరిదాస్ పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

400 చదరపు అడుగుల కంటే తక్కువ
600 చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలం ఉండరాదు
ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలి
హరిదాస్ పల్లి పంచాయతీ కార్యదర్శి కుర్వ వెంకటయ్య



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలని హరిదాస్ పల్లి పంచాయతీ కార్యదర్శి కుర్వ వెంకటయ్య అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. శుక్రవారం ధరూర్ మండల పరిధిలోని హర్దాస్పల్లి పంచాయతీ కార్యదర్శి కురువ వెంకటయ్య ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వడ్ల యాదయ్య, జి వినోద్, బలిజ రాజు, శివ పూజ, పగడం పార్వతమ్మ ఆధ్వర్యంలో ఇప్పాయిపల్లి లక్ష్మి, మోముల స్వప్న ఇంటి నిర్మాణాలకు ముగ్గు వేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ, హరిదాసు పల్లి గ్రామపంచాయతీకి మొత్తం 12ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 9 ఇండ్లకు ప్రోసిడింగ్స్ అందజేశామని, 8ఇండ్లకు గ్రౌండింగ్ వేశామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు నాలుగు విడతలలో బిల్లులు వస్తాయని స్పష్టం చేశారు. బేస్మిట్ పూర్తయిన తర్వాత ఒక లక్ష రూపాయలు, లెంటల్ లెవెల్ గోడలు నిర్మాణం పూర్తయిన తర్వాత ఒక లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మాణం పూర్తయిన తర్వాత రెండు లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన ఒక లక్ష రూపాయలు, మొత్తం 5 లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన లబ్ధిదారులకు బిల్లులు రావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, మోముల మానయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొబ్బరికాయల వేలం పాటను దక్కించుకున్న చర్ల శ్రీనివాస్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా మొమిన్ పెట్ మండల పరిధిలోని వెనుక తల గ్రామంలోని శ్రీ సద్గురు శంకరా భారతి శనీశ్వర స్వామి దేవాలయం లో శుక్రవారం నిర్వహించిన కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్మకం బహిరంగ వేలంపాట ఒక సంవత్సర కాలమునకు గాను రూపాయలు మూడు లక్షల యాభై వేలకు చర్ల శ్రీనివాస్ దక్కించుకున్నారనీ ఆలయ కార్య నిర్వహణ అధికారి వి నరేందర్ అన్నారు. గత అవసరం కన్నా ఈ సంవత్సరం 85,000 రూపాయలు అదికముగా వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వి. నరేందర్ తెలిపారు. ఈ వేలం పాట శాంతి కుమారి ఆధ్వర్యంలో నిర్వహించబడిందని అన్నారు. ఈ వేలం పాటలో ఎన్కతల గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డైరీలు అందజేసిన ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం మండలంలో పోల్కంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు కిషోర్ తన స్వంత డబ్బులతో విద్యార్థులకు డైరీలను అందజేశారు. విద్యార్థులు బాగా చదివి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ప్రతి రోజు డైరీ రాయటం వలన పాఠశాలలో బోధించిన విషయాలు గుర్తుంచుకొని బాగా చదవటానికి దోహద పడతాయని తద్వారా క్రమశిక్షణ అలవృచుకోవచ్చు నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పాతూరి శ్రీనివాస్ గౌడ్, దత్తాత్రేయ, ఇందిరా, గీత, అంబికా, అశోక్ కుమార్, రాములయ్య, జయ కృష్ణా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**అక్షర విజేత, గణపురం:**

గణపురంమండలం గాంధీనగర్ గ్రామం లో పట్టుకున్న గంజాయి కేసు గురించి చిట్యాల సిఐ డి. మల్లేష్ పట్టుకున్న వ్యక్తులు వివరాలను గణపురంపోలీస్ స్టేషన్ లోవిలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది. 11.07.2025 వ రోజున ఉదయం 7 గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు గణపురం ఎస్సై తమ సిబ్బందితో గాంధీనగర్ గ్రామం శివారులో ఒక వేపచెట్టు కింద అనుమానంగా ఉన్న వ్యక్తిని పట్టుకొనుటకు అతని వద్దకు వెళ్లగా అతడు పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకొని పంచుల సమక్ష్యం లో విచారించగా అతడు తన పేరు బెద్దల శ్రీనివాస్ %బా/శీ% రాజయ్య, వయసు 19 సంవత్సరాలు వెంకటేశ్వర్లపల్లి అని చెప్పి తను గతకొంతకాలంగాహైదరాబాద్‌లోని ఒక పబ్‌లో వర్కర్‌గా పని చేస్తూ,అదే క్రమంలో మహారాష్ట్ర రాష్ట్రం లోని బల్లర్శ ప్రాంతం నుండి వచ్చిన వ్యక్తి సల్మాన్ మాజీత్ ఖాన్ తో పరిచయం ఏర్పడి, ఆ తరువాత అతడు మహారాష్ట్ర లో గంజాయి తక్కువ ధరకు దొరుకుతుంది అని చెప్పగా, అట్టి వ్యక్తి తన పబ్ లో పని చేయడం కంటే ఆ ప్రాంతం లో తక్కువ ధరకు గంజాయి కొనుకొన్ని వచ్చి ఇక్కడ అమ్మితే ఎక్కువ లాభం వస్తుంది అని నిశ్చయించుకొని అట్టి విషయంను శ్రీనివాస్ తన గ్రామం లోని తన బాల్య మిత్రుడు అయిన జనగం ప్రేమ్ తేజ్ తో చెప్పగా అతడు నువ్వు తీసుకరా నేనుఇక్కడ భూపాలపల్లి ,రామప్ప కాలనీ , గణపురం లో అమ్మి పెడుతా వచ్చిన లాభం నీ చేరి సగం తీసుకుందాం అని అన్నాడు, శ్రీనివాస్ దీనికి అంగీకరించి మహారాష్ట్ర రాష్ట్రం లోని బల్లర్శ ప్రాంతం నుండి సల్మాన్ మాజీత్ ఖాన్ ద్వారా,గంజాయి ని గతం లో పలుమార్లు తీసుకొని వచ్చి భూపాలపల్లి,గణపురం పరిసర ప్రాంతం లో అమ్ముతున్నారు. అదే క్రమంలో తేదీ 09.07.2025 రోజున గంజాయి తేవడం కోసం రైలు ద్వారా మహారాష్ట్ర లోని బల్లర్శ కి వెళ్ళి సల్మాన్ మాజీత్ ఖాన్ దగ్గర ఒక కేజి గంజాయి కొని తిరిగి వస్తు గాంధీనగర్ క్రాస్ రోడ్డు వద్ద దిగి ఆ గ్రామ శివారులోని ఒక వేప చెట్టు కింద కూర్చోని ప్రేమ్ తేజ్ కోసం చూసే క్రమం లో గణపురం ఎస్సై తన సిబ్బంది తో వెళ్ళి పట్టుకున్నాడు.

పట్టుకున్న ఒకరిలోబెద్దల శ్రీనివాస్ వెంకటేశ్వర్లపల్లి అదుపులోకి తీసుకోగా మిగతా ఇద్దరుజనగాం ప్రేమ్ తేజ్ వెంకటేశ్వర్లపల్లి,సల్మాన్ మజిత్ ఖాన్,బల్లర్శ ,మహారాష్ట్ర పరారీలో ఉన్నట్టు సమాచారం.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ

**ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్**



**అక్షర విజేత, ఎల్కతుర్తి /హనుమకొండ**

శుక్రవారం రోజు ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్య క్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.. స్కూల్ బిల్డింగ్ లో 4 రూములు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు రూములు లేక ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నూతన బిల్డింగ్ నిర్మించాలి అన్నారు. అదేవిధంగావిద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారని అన్నారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు బొక్కల పాటి సాల్మన్ రాజ్. మండల కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి,కవితక్క పోరాట ఫలితమే బీసీ రిజర్వేషన్లు

**తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి రావు**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు తేవడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి రావు అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకరావడానికి ముఖ్య కారణం "తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత పోరాటమేనని అన్నారు. ఇలా ఆర్డినెన్స్ తో బీసీలకు తాత్కాలిక లాభమే అవుతుందని, అయినా కూడా దీనిని స్వాగతిస్తున్నామని అవంతి రావు అన్నారు. బీసీలకు శాశ్వతంగా న్యాయం జరగాలంటే ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందో దానిని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని అవంతి రావు అన్నారు. 9 వ షెడ్యూల్ చేర్చినపుడే విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వేషన్లు న్యాయం జరుగుతుందని యునైటెడ్ పూలే ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు డా.శ్రీనివాస్ గౌడ్ కేంద్రం ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదించేలా స్థానిక ఎంపి అరవింద్ తో పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్ పోరాడాలని అన్నారు. 9వ షెడ్యూల్ చేర్చేవిధంగా కృషి చేయాలని అన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేవలం రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే కాకుండా విద్యా ఉద్యోగాల్లో కూడ 42శాతం రిజర్వేషన్లకై ఆర్డినెన్స్ తేవాలని అన్నారు. బీసీల అభ్యున్నతికై నిరంతరం పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి




అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు దర్శనం దేవేందర్, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ భరద్వాజ్ , అఖిలభారత వంజర సంఘ రాష్ట్ర అధ్యక్షులు, బీసీ యువజన సంఘ నాయకులు కొయ్యాడ శంకర్, బగ్గలి అజయ్, నాయకులు తెలంగాణ శంకర్, సాయి చరణ్, ఎండల ప్రసాద్, మీసాల శంకర్, సాయి కృష్ణ, పంచ రెడ్డి మురళి, శ్రీనివాసాయ, వెల్మల్ సురేష్, రేఖ, శోభా, సరిత తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఈసీఐఎల్ ఆఫీసర్ టెక్నికల్ శాలిని ప్రత్యేక పూజలు



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈసీఐఎల్ హైదరాబాద్ ఆఫీసర్ టెక్నికల్ శాలిని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వినయ్ ఆమెను సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగాసన్మానించితీర్థప్రసాదాలను అందజేశారు.

# దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్య

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధి శివరెడ్డి పేటలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన, కళాశాలలో వివిధ విభాగాలకు ఎన్నికల్లో నాయకులుగా ఎంపికైన విద్యార్థినులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ,విద్య పట్ల సానుకూల శక్తితో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ కావాలన్నా మంచి కలలను కనాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, క్రమశిక్షణతో ఎన్ని సమస్యలు వచ్చిన వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు.దేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని విద్యార్థుల ఉద్దేశించి కలెక్టర్






తెలిపారు. న్యాయ, వైద్య, ఐఐటి తరగతులు నిర్వహించేందుకు పరిపాలనపరంగా ఖచ్చితమైన చేయూతనందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.కళాశాలలో విద్యార్థులు చేపట్టిన మాక్ ఎన్నికల నిర్వహణ విధానంపై చేపట్టిన వీడియో ఎంతగానో ఆకట్టుకున్నది. రాష్ట్రస్థాయి ఇంటర్మీడియట్ మొదటి,రెండవ సంవత్సరంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలకు ఘనంగా సన్మానం తో పాటు 10 వేల రూపాయల నగదు పారితోషికాన్ని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా కళాశాలలో ఎన్నికైన లీడర్లను కలెక్టర్ సన్మానించారు. అనంతరం వసతి గృహంలోని భోజన శాలలో విద్యార్థినిలతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఉన్న బియ్యం, కందిపప్పు, రవ్వ నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినిలకు అందజేస్తున్న మెను వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కళాశాల ప్రిన్సిపల్ మహమూదా ఫాతిమా, రిటైర్డ్ డిఎండబ్ల్యూఓ హనుమంతరావు,స్థానిక నాయకులు హఫీజ్, అబ్దుల్ బషీర్, వెంకట్ రెడ్డి, ఫక్రుద్దీన్, విద్యార్థినిల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# పీఆర్టీయు టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షునిగా శ్రీనివాస్

**ఉత్తర్వులు జారీ చేసిన స్టేట్ చీఫ్- జనరల్ సేకరిట్రీ**

**అక్షరవిజేత,పాపన్నపేట**



పీఆర్టీయు టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షునిగా తాళ్ళ శ్రీనివాస్ ను నియమిస్తు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి లు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా గత అధ్యక్షుని సభ్యత్వం రద్దు చేసినందున, జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా ఉన్న తాళ్ల శ్రీనివాస్ ను అడ్ హాక్ పద్దతిన జిల్లా అధ్యక్షునిగా నియామకం చేయడం జరిగిందని,తదుపరి జిల్లా అధ్యక్షున్ని ఎన్నుకునే వరకు శ్రీనివాస్ కొనసాగుతారని, ఇట్టి ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని వివరించారు. కాగా తాళ్ల శ్రీ నివాస్ పాపన్నపేట మండలం చీకోడ్ లింగాయపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. తాళ్ల శ్రీనివాస్ నియామకం పట్ల పాపన్నపేట, టేక్మాల్,మెదక్ మండలాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# నానో' యూరియ- డీఏపిలతో అధిక ప్రయోజనాలు

**వ్యవసాయ శాస్త్రవేత్త రవికుమార్**

**అక్షరవిజేత,పావన్నపేట**

నానో యూరియ - డీఏపిల వాడకం వల్ల అధిక ప్రయోజనాలు ఉంటాయని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త రవికుమార్ సూచించారు. శుక్రవారం ఆయన వ్యవసాయ అధికారులతో కలసి పావన్నపేట మండలం తమ్మాయపల్లి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా రైతులతో మాట్లాడుతు నానో డీఏపి వాడకం వల్ల సగం నుండి 1 సంచి వరకు ఆదా అవుతుందని తెలిపారు. దీనికి రవాణ ఖర్చులు కూడా తగ్గుతాయని,నేల ఆరోగ్యంగా ఉండేలా చూస్తుందన్నారు.పీఎస్బీ వాడకం వల్ల నేలలో ఉన్న భాస్వరం త్వరగా కరుగుతుందన్నారు. నానో యూరియా స్ప్రే చేసిన 4 గంటల్లోపు 95 శాతం శోషణ జరుగుతుందన్నారు.వీటి వాడకం వల్ల ఖర్చు ఆదాతో పాటు, సత్వర ఫలితాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల వ్యవసాయ అధికారి నాగమాధురి,ఏఇఓ నాగరాజు, రైతులు తమ్మాయిపల్లి ఎస్ రాంరెడ్డి, అనిల్ రెడ్డి, గొల్ల సాయిలు,విఠల్ తదితరులు పాల్గొన్నారు.



# రెండు లక్షల ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి నియోజకవర్గం పరిధిలోని ఖిల్లా ఘణపురం మండలం షాపూర్ గ్రామ ఊరంచుతాండకు చెందిన మూడవత్ బద్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.మెరుగైన వైద్యం చేయించుకునేందుకు తమ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని ప్రభుత్వపరమైన ఎల్‌ఓసి మంజూరు చేయించాలని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి



గారిని కోరడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన వారికి 2 లక్షల విలువైన ఎల్‌ఓసి ని మంజూరు చేయించారు.ఈ క్రమంలో మంజూరైన ఎల్ వో సి నీ శుక్రవారం హైదరాబాదులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.తమ ఆర్థిక స్థితిగతులు గతులను దృష్టిలో ఉంచుకొని మాకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఎల్‌ఓసి నీ మంజూరు చేయించి ఇచ్చినందుకు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆపదలో ఉన్న కూన సాయి బాబా కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన బాల్య స్నేహితులు

వైద్య ఖర్చుల కోసం లక్షా ఎనిమిది వేల ఐదు వందలరూపాయల ఆర్థిక సహాయం అందజేత.



అక్షర విజేత: చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో తమ తోటి స్నేహితుడు కూన సాయి బాబా అనారోగ్యానికి గురైతే బాల్య స్నేహితులు స్పందించి అంతా కలిసి వైద్య ఖర్చుల కోసం ఒక లక్షా ఎనిమిది వేల ఐదు వందలరూపాయలను, హైదారాబాద్ లోని హస్పిటల్ లో ఉన్న అతని భార్య కూన రజిత కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారి మిత్రులు మాట్లాడుతూ చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన కూన సాయి బాబా కు ఇటీవల బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి తీవ్ర అనారోగ్యంనకు గురై ,హైదారాబాద్ లోని యశోద ఆసుపత్రిలో అడ్మిట్ కావడంతో డాక్టర్లు తక్షణమే ఆపరేషన్ చేయాలని అందు కు లక్షల్లో ఖర్చు అవుతుందని చెప్పడంతో సాయి బాబా ను ఎలాగైనా బ్రతికించుకోవాలనే ఆకాంక్షతో అప్పులు తెచ్చి ఆపరేషన్ చేయించారు.. ఇప్పటికే దాదాపుగా 20 లక్షలు ఖర్చు అయ్యాయని, కూన సంపత్ భార్య రజిత తెలిపారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన సాయిబాబా కు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో బ్రతుకుదెరువు కోసం కరీంనగర్ వెళ్లి ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేసుకుంటూ తన భార్యను, ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని,తన భార్య కూడా కుట్టు మిషన్ కుడుతూ బ్రతుకుతున్నారని తెలిపారు. 1997-1998 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మిత్రులు సాయి బాబా అనారోగ్య పరిస్థితి తెలుసుకొని, వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు అందరు కలసి ఒక లక్షా ఎనిమిది వేల,ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని సాయి బాబా భార్య రజితకు అందజేసి,చికిత్స పొందుతున్న సాయిబాబాను చూసి ఆరోగ్య పరిస్థితి గురించి రజితను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో బూడిద సదాశివ, అందె చిన్న స్వామి,మేకల కుమార్,వోద్దిరాల విజయ్ కుమార్,పులి శ్రీనివాస్,అంతగిరి సాయిలు,సుతారి శ్రీనివాస్,బూడిద బాలు,తదితరులు ఉన్నారు.

## శాస్త్ర సాంకేతిక పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణ కార్యక్రమంలో సీపీ సాయి చైతన్య



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన పద్ధతులను ఉపయోగిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్నటువంటి నేరాల నియంత్రణకు కేసులలో కొత్తదనం తీసుకువచ్చి కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. శుక్రవారం నిజామాబాదు పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాలులో పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో గల కేసుల యొక్క పరిశోధనలో నాణ్య తను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుండి చార్జ్ షీట్ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు అనగా ఎఫ్.ఐ.ఆర్ , పంచనామా , నేరస్తుల ఒప్పుకోలు పంచనామ స్టేట్మెంట్ రికార్డు చేయు విధాన ము గోప్యత పాటించాలని తెలిపారు. నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగినటు వంటి నేరానికి, నేర స్థలానికి జత చేయడం విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏయే పద్ధతులను వాడాలి, పాత కేసుల యొక్క విచారణలో ఉన్నటువంటి విషయాలు తెలియపరచి చార్జ్ షీట్ రిపోర్టు కోర్టులలో సమర్పించే వరకు ఫారిన్సిక్ సైన్స్ ను వాడుకునే విధివిధానాలను, కోర్టులో వేసే చార్జ్ షీట్ తయారుచేసి విధివిధానాలను కూడా తెలియజేశారు. ఈ శిక్షణ మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత పోలీస్ స్టేషన్లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి సంబంధిత అధికారికి శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసులలో పరిపక్వతను సాధించాలని హితువు పలికారు. ఈ శిక్షణ లో నిజామాబాద్ అదనపు డీసీపీ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి, ట్రైనింగ్ సి టి సి ఎ సి పి మస్తాన్ అలీ, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్రోళ్ల లక్ష్మమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి

అక్షర విజేత మహేశ్వరం



మహేశ్వరం మండల కేంద్రం మహేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, తల్లి"కీ!శే" కర్రోళ్ల.లక్ష్మమ్మ రాత్రి పరమపదించిన విషయం తెలుసుకున్న మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, హుటాహుటిన మహేశ్వరం గ్రామం చేరుకుని లక్ష్మమ్మ పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి చెంద్రయ్య,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..వారితో పాటు చిలకమర్రి నరసింహ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ మంచే. పాండు యాదవ్, వైస్ చైర్మన్ దేవరపల్లి. వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ కాడమోని ప్రభాకర్,సీనియర్ నాయకులు రాం రెడ్డి, పోతర్ల అంబయ్య యాదవ్,మునగపాటి నవీన్, దేవుల నాయక్, ఎం ఏ షమీర్, సీతారాం నాయక్, సిల్వా రెడ్డి, రవీనా నాయక్, చెంద్ర శేఖర్ రెడ్డి,కాకి కుమార్, కటికల శ్రీను, కట్నం పర్వతాలు,యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు కృష్ణ యాదవ్,శివ మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# వాజ్‌పేయీ - గాంధీయ సోషలిజం, వాస్తవిక జాతీయవాదం : ఓ విశ్లేషణ

అటల్ బిహారీ వాజ్‌పేయీ భారత రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఆకర్షించిన నాయకుడు. ఆయన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సిద్ధాంతాన్ని గాంధీయ సోషలిజంతో అలాగే వాస్తవిక జాతీయవాదంతో సమన్వయం చేసిన నేతగా ప్రఖ్యాతి గాంచారు. అంతే కాదు హిందూ జాతీయవాదంతో కూడిన ఒక విశిష్ట రాజకీయ దృక్పథాన్ని రూపొందించారు. ఈ సమన్వయం వాజ్‌పేయీ యొక్క పాలనలో స్పష్టంగా కనిపిస్తుంది. ఇది ఒకవైపు బీజేపీ యొక్క సాంస్కృతిక జాతీయవాదాన్ని బలపరిచింది. మరోవైపు విస్తృత ఆకర్షణ కోసం సమ్మిళిత రాజకీయ విధానాన్ని అవలంబించింది. ఈ వ్యాసం వాజ్‌పేయీ యొక్క రాజకీయ దూరదృష్టిని, ఆయన సిద్ధాంతపరమైన సమన్వయాన్ని, భారత రాజకీయ ముఖ చిత్రం పై దాని ప్రభావాన్ని విశ్లేషిస్తూ, విమర్శనాత్మక దృక్కోణంతో పరిశీలిస్తుంది. వాజ్‌పేయీ రాజకీయ జీవితం భారతీయ జనసంఘ్‌తో ప్రారంభమైంది, ఇది బీజేపీకి పూర్వ సంస్థ. జనసంఘ్ హిందూ జాతీయవాదం స్ఫూర్తిగా బలమైన సిద్ధాంత ప్రాతిపదికన నడిచింది. ఈ విధానాన్ని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) సమర్థించింది. ఈ సిద్ధాంతం భారతీయ సంస్కృతి అలాగే హిందూ గుర్తింపును కేంద్రంగా చేసుకుని, జాతీయవాద భావనను నిర్మించింది. అయితే, వాజ్‌పేయీ ఈ హిందూ జాతీయవాదాన్ని గాంధీయ సోషలిజంతో సమన్వయం చేయడం ద్వారా ఒక విశిష్ట రాజకీయ గుర్తింపును సృష్టించారు. గాంధీయ సోషలిజం సమానత్వం, స్వావలంబన, గ్రామీణాభివృద్ధిపై దృష్టి సారిస్తుంది. ఇది బీజేపీ యొక్క సాంప్రదాయ సిద్ధాంతంతో సరిపోలనప్పటికీ, వాజ్‌పేయీ దానిని వాస్తవికంగా అనుసరించారు.

వాజ్‌పేయీ యొక్క పాలన (1998-2004) ఈ సమన్వయానికి ఒక ఆచరణాత్మక రూపాన్ని ఇచ్చారు. ఉదాహరణకు చూస్తే ఆయన నాయకత్వంలో బీజేపీ నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) అనే సమ్మిళిత కూటమిని నడిపింది. ఈ కూటమిలో విభిన్న రాజకీయ భావజాలాలు కలిగిన పార్టీలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. కానీ, వాజ్‌పేయీ తన సమన్వయ దృష్టితో అవన్నీ ఏకం చేశారు. హిందూ జాతీయవాదం యొక్క కొన్ని అంశాలు, ఉదాహరణకు అయోధ్యలో రామమందిర నిర్మాణం వంటి అంశాలు, బీజేపీ యొక్క కోర్ ఓటర్లను ఆకర్షించాయి. అయితే, వాజ్‌పేయీ ఈ అంశాలను సమతుల్యం చేస్తూ, ఆర్థిక సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అలాగే విదేశాంగ విధానంలో వాస్తవిక దృక్పథాన్ని అవలంబించారు. ఉదాహరణకు, గోల్డెన్ క్వాడ్రిలాటరల్ ప్రాజెక్ట్ అలాగే గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు వంటి కార్యక్రమాలు గాంధీయ సోషలిజం యొక్క స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయి. ఇవి గ్రామీణ భారతదేశం యొక్క అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్నాయి.

వాజ్‌పేయీ యొక్క వాస్తవిక జాతీయవాదం ఆయన విదేశాంగ విధానంలో కూడా స్పష్టంగా కనిపిస్తుంది. 1998లో పోఖ్రాన్ అణు పరీక్షలు భారతదేశ జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ నిర్ణయం హిందూ జాతీయవాద శిబిరంలో జాతీయ గర్వాన్ని రేకెత్తించింది. కానీ, అదే సమయంలో అంతర్జాతీయ సమాజంతో సంబంధాలను దెబ్బతీయకుండా ఉండటానికి వాజ్‌పేయీ సమయస్ఫూర్తి తో జాగ్రత్తగా నడిచారు. ఆనాటి అమెరికాతో సత్సంబంధాలను బలోపేతం చేసుకోవడం, పాకిస్తాన్‌తో శాంతి చర్చలు (లాహోర్ బస్ యాత్ర వంటివి), అలాగే చైనాతో సంబంధాలను మెరుగుపరచడం వంటి చర్యలు ఆయన వాస్తవిక దృష్టిని, రాజనీతిజ్ఞతను ప్రదర్శించాయి. ఈ విధానం హిందూ జాతీయవాదం అనే సైద్ధాంతిక దృక్పథాన్ని ఒకవైపు అలాగే మరోవైపు ఆదర్శవాదాన్ని ఆచరణాత్మక రాజనీతిని సమన్వయం చేసే దృష్టి కోణాన్ని ఏక కాలంలో ప్రదర్శించటం ఆయన తన ప్రజ్ఞాపాటవాన్ని చూపినట్లైంది.

అయితే, వాజ్‌పేయీ యొక్క ఈ సమన్వయం విమర్శల నుండి తప్పించుకోలేదు. ఒకవైపు, హిందూ జాతీయవాద శిబిరం ఆయనను కొన్నిసార్లు అతిగా సమ్మిళితంగా ఉన్నారని భావించింది. ఉదాహరణకు, అయోధ్య వివాదంలో ఆయన తీసుకున్న సమతుల్య వైఖరి ఆర్ఎస్ఎస్ మరియు విశ్వ హిందూ పరిషత్ వంటి సంస్థలలో కొంత అసంతృప్తిని కలిగించింది. మరోవైపు, విమర్శకులు వాజ్‌పేయీ పాలనలో హిందూ జాతీయవాద ఎజెండాను మరింత బలంగా అమలు చేయకపోవడం వల్ల సెక్యులరిజం బలహీనపడిందని వాదించారు. 2002 గుజరాత్ అల్లర్లు ఈ విమర్శలకు ఒక కేంద్ర బిందువుగా మారాయి. వాజ్‌పేయీ ఈ అల్లర్లను ఖండించినప్పటికీ, ఆయన ప్రభుత్వం దానిని సమర్థవంతంగా నిరోధించలేక పోయిందని విమర్శలు ఎక్కువగానే వచ్చాయి. ఈ సంఘటన హిందూ జాతీయవాదం యొక్క సవాళ్లను అలాగే దానిని సమ్మిళిత రాజకీయాలతో సమన్వయం చేయడంలోని సంక్లిష్టతను బహిర్గతం చేసింది.

వాజ్‌పేయీ యొక్క రాజకీయ సిద్ధాంతం యొక్క విజయం ఆయన విస్తృత ఆకర్షణలో ఉంది. ఆయన కవిత్వాత్మక భాషా చాతుర్యం లో ఉంది. ఆయన ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, అందర్నీ కలుపుకొని పోయే సమ్మిళిత దృష్టి బీజేపీని ఒక జాతీయ పార్టీగా మార్చడంలో కీలక పాత్ర పోషించాయి. ఆయన హిందూ జాతీయవాదాన్ని గాంధీయ సోషలిజంతో మిళితం చేసి, ఆర్థిక సంస్కరణలు అలాగే జాతీయ భద్రత వంటి వాస్తవిక అంశాలతో సమతుల్యం చేయడం ద్వారా ఒక కొత్త రాజకీయ గుర్తింపును సృష్టించారు. ఈ సమన్వయం బీజేపీ యొక్క సాంస్కృతిక జాతీయవాద ఎజెండాను మరింత విస్తృతంగా ప్రేక్షకులకు ఆకర్షణీయంగా చేసింది. అయితే, ఈ సమన్వయం అన్ని సమయాల్లో సమతుల్యంగా ఉండలేదు, మరియు కొన్ని సందర్భాల్లో హిందూ జాతీయవాదం యొక్క తీవ్రత ఆయన సమ్మిళిత దృష్టిని సవాలు చేసింది.

చివరిగా, అటల్ బిహారీ వాజ్‌పేయీ యొక్క రాజకీయ జీవితం ఒక సంక్లిష్టమైన సిద్ధాంతానికి, విజయవంతమైన ఆచరణాత్మక సమన్వయానికి నిదర్శనం. ఆయన గాంధీయ సోషలిజంతో పాటు వాస్తవిక జాతీయవాదంతో హిందూ జాతీయవాదాన్ని సంమిళితం చేసి, బీజేపీ యొక్క సిద్ధాంతాన్ని విస్తృత ఆకర్షణ కలిగిన రాజకీయ శక్తిగా మార్చారు. ఈ సమన్వయం ఆయన పాలనలో ఆర్థిక సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు విదేశాంగ విధానంలో స్పష్టంగా కనిపిస్తుంది. అయితే, ఈ సమన్వయం విమర్శల నుండి పూర్తిగా తప్పించుకోలేదు. కొన్ని సందర్భాల్లో సమతుల్యతను కాపాడడంలో సవాళ్లను ఎదుర్కొంది. వాజ్‌పేయీ యొక్క వారసత్వం భారత రాజకీయాలలో ఒక సమ్మిళిత, వాస్తవిక, ఆకర్షణీయ నాయకత్వంగా నిలిచింది. ఇది బీజేపీ భవిష్యత్తు రాజకీయ వ్యూహాత్మక విజయాలకు బీజం వేసింది.



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

# బీసీ బిడ్డలకే రాజ్యాధికారం

- 42శాతం బీసీలకు రిజర్వేషన్ సాహసోపేతమైన నిర్ణయం.
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్

అక్షరవిజేత,టేక్మాల్:

బీసీల రాజకీయ అభ్యున్నతికి కామారెడ్డిలో ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ ప్రకటించిన బీసీ డీక్లరేషన్ ప్రకారం మాటిస్తే తపం మడమతిప్పం అన్న విధంగా కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ స్థానిక ఎన్నికలకు చేసి చూపించడం జరిగిందని ఇది గొప్ప సాహసోపేత చారిత్రాత్మక నిర్ణయం అని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మా రమేష్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తున్న తీరుపై కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల అనంతరం ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.



కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదని అన్నారు. రాజకీయ చరిత్రలోనే సంచలనం రేకెత్తించే గొప్ప సాహసోపేతమైన 42 శాతం బీసీలకు రిజర్వేషన్ నిర్ణయాన్ని అమలు చేయబోతున్నామని అన్నారు. కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ సందర్భంగా మాట ఇచ్చి నేడు నెరవేర్చబోతున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంత క్లిష్టమైన సరే వాటిని అమలు చేసే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భుజస్కాంతాలపై వేసుకున్నారని ఆయన అన్నారు. సామాజిక అసమానతలను నిర్మూలించేందుకు 42 శాతం బీసీల రిజర్వేషన్ ఒక శిలా శాసనమని అన్నారు. గతంలో రెండు శాతం ఉన్న వర్గాలు దేశాన్ని పాలించాయని 7 శాతం ఉన్న వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను, 0.5 శాతం ఉన్న వర్గాలు తెలంగాణను సుదీర్ కాలం పాలించాయని ఇది రాజకీయ అసమానతలకు అన్యాయాలకు నిదర్శనం అని అన్నారు. కుల గణనపై భారజోడు యాత్ర సందర్భంగా అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశానికే నేడు కులగనన ఆదర్శమైందని అన్నారు. బీసీలపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద బీసీ కులగన్నన తదితర రిజర్వేషన్ అంశాలను పురస్కరించుకొని ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై పూర్తి చిత్తశుద్ధి ఉందని అన్నారు బీసీ బిడ్డల కోసం రాజ్యాధికారాన్ని తెచ్చేందుకు గతంలో బీసీ నేత ఆర్ కృష్ణయ్య తదితర బీసీ నాయకులతో కలిసి అనేక చర్చలు జరిగాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

త్వరలో మహిళా రిజర్వేషన్లు కూడా ప్రకటించబోతున్నామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి దామోదర రాజనర్సింహ, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హెూంశాఖ సలహా మంత్రి పుట్టినరోజు వేడుకలు

అక్షర విజేత బెల్లంపల్లి

హెూం శాఖ సలహా మంత్రి మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం బెల్లంపల్లి బీజేపీ నాయకురాలు నల్లుల సంగీత ఆధ్వర్యంలో బెల్లంపల్లి శివాలయం లో ప్రత్యేక పూజలు జరిపించారు . హెూం శాఖ సలహా మంత్రి మంత్రి బండి సంజయ్, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పూజలు జరిపించి, అనంతరం భక్తులకు పులిహెూర.. దద్దోజనం, సదుపాయాలు ఏర్పాటు చేసారు, వారికి భోజనం అందించారు.



## బెల్లంపల్లి పట్టణం లోని టేకులబస్తిలో డెంగ్యూ పాజిటివ్ హెల్త్ క్యాంప్

డిప్యూటీ డిఎంహెచ్వో సుధాకర్ నాయక్,
డాక్టర్ సుచరిత డాక్టర్ సౌజన్యలు బస్తి వాసులకు డెంగ్యూ పరీక్షలు

అక్షరవిజేత,బెల్లంపల్లి :



డిప్యూటీ డిఎంహెచ్వో సుధాకర్ నాయక్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో దోమకాటుతో వచ్చే ఈ వైరల్ వ్యాధిని ప్రారంభంలో గుర్తించి, సరైన చికిత్స అందిస్తే ప్రమాదం ఉండదు. లేదంటే వ్యాధి ముదిరి ప్రాణాలకే ప్రమాదంగా మారవచ్చు. అందుకే వైరల్ ఫీవర్ లక్షణాలు ఉంటే కచ్చితంగా వైద్యుల సలహాతో డెంగీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. హెల్త్ క్యాంపు లో డాక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పిఏపై చర్యలు తీసుకోరా?

## మహాజన సోషలిస్ట్ పార్టీ (ఏంఎస్పీ) జిల్లా అధ్యక్షుడు సరికేల పోశెట్టి




అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :

ప్రజా ప్రతినిధులకు పర్సనల్ అసిస్టెంట్ గా ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉండకూడదని 2016 సెప్టెంబర్ 7న విద్యార్థుల హక్కులను కాలరస్తుందని , విద్యా హక్కు చట్టానికి విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించినా దానికి విరుద్ధంగా ధర్పల్లి మండలంలోని మైలారం గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ గా ఉన్న గడ్డం శ్రీనివాస్ రెడ్డి పీఏగా వ్యవహరిస్తున్నారని మహాజన సోషలిస్ట్ పార్టీ (ఏంఎస్పీ) జిల్లా అధ్యక్షుడు సరికేల పోశెట్టి అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో సరికేల పోశెట్టి విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ సార్... ఎమ్మెల్యే పిఎ పై చర్యలు తీసుకోరా...? అని, సుప్రీంకోర్టు ఇచ్చిన నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి, విద్యార్థులకు నాణ్యమైన సక్రమమైన విద్యని అందించేలా చూడాలని కోరారు. భారత రాజ్యాంగంలో ఉన్న నియమ నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పు నియమ నిబంధనలను ఒక్కో అధికారికి ఒక్కోరకంగా ఉంటుందా...? అందరూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ నియమ నిబంధనల ప్రకారం, సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కచ్చితంగా అందరూ కట్టుబాట్ల తోనే ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే ఓ ఎమ్మెల్యేని ఎన్నుకోవడం జరిగిందని, కానీ ఇక్కడ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని నియమ నిబంధనలను , సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బేకతారు చేస్తూ ఓ ఉపాధ్యాయుడు వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. పాఠశాలకు వెళ్లకుండా సెలవులు పెడుతూ ప్రజా ప్రతినిధి వద్ద పిఎ గా వ్యవహరిస్తున్నారని పలు దినపత్రికలలో కథనాలు రావడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఆ విషయాలను పరిగణలోకి తీసుకొని విద్యార్థులకు సరైన సక్రమమైన విద్య అందించే విధంగా ఆ ఉపాధ్యాయుడు పైన కలెక్టర్ చర్యలు తీసుకుని, ఆ ఉపాధ్యాయుడు పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏంఎస్పీ పట్టణ అధ్యక్షులు శీలంయాదగిరి మాదిగ, కాందేశి నవీన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల వైద్యునిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పిల్లల వైద్యుడు మద్యం సేవించి చికిత్స అందించాడని ఆరోపిస్తూ బాధితురాలు శుక్రవారం 1వ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.జిల్లా కేంద్రంలోని అసద్ బాబా నగర్ రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్న గైక్వాడ్ అర్చన తన బిడ్డ జ్వరంతో వాంతులు, వీరేచనలు చేసుకుంటుండడంతో ఖలీల్ వాడి లో ఉన్న సాయి ప్రసాద్ పిల్లల ఆసుపత్రి కి బుధవారం రాత్రి తీసుకువచ్చినట్లు తెలిపారు. అస్పత్రికి వచ్చిన పిల్లల వైద్యుడు డా.గోపాల్ సాయి ప్రసాద్ వద్ద మద్యం వాసన రావడంతో తాగి వైద్యం చేయచ్చా అని వైద్యుని ప్రశ్నించడంతో తమ పై అగ్రహం వ్యక్తం చేస్తూ కులం పేరుతో దూషిస్తూ ఆసుపత్రి సిబ్బందితో బయటకు నెట్టి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను తమ అపార్ట్ మెంట్ లో నివసించే జిల్లా మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు తిప్రికా మహేశ్వరి కి తెలుపగా ఆమె వైద్యున్ని వివరణ అడుగగా నీవేవరు నన్ను ప్రశ్నించేదంటూ కులం పేరు తో ఆసుపత్రిలలోకి వచ్చి దౌర్జన్యాలు చేస్తున్నారా అంటూ ఆవేశంతో ఊగిపోయాడన్నారు. తాము సదరు పిల్లల వైద్యునిపై డయాల్ 100 కు ఫోన్ చేయగా పోలీసులు వచ్చి డాక్టర్ కు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. గురువారం ఉదయం నగరంలోని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్లో సదరు వైద్యుని పై కులం పేరుతో దూషించాడని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశామన్నారు. తమకు న్యాయం జరిపి వైద్యునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తప్పతాగి వైద్యం చేస్తున్న పిల్లల వైద్యుని పై చర్యలు తీసుకోవాలని బాధితురాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీకి ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయమై 1వ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతిని వివరణ కోరగా వైద్యుని పై పిర్యాదు అందిందని విచారణ చేపడుతున్నామని తెలిపారు.

# “శ్రీ చైతన్య స్కూల్లో గ్రీన్ ఇండియా మిషన్” కార్యక్రమం






అక్షర విజేత ఖమ్మం:-

నగరంలో స్థానిక ట్రంకు రోడ్డు నందు ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ( ఆర్ జేసీ బ్రాంచ్) నందు జూన్ మరియు జూలై మాసంలో నిర్వహించేటటువంటి స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేసేలా ప్లకార్డులను చేత పట్టుకొని గట్టిగా నినాదాలు చేస్తూ పాఠశాల నుండి కాలువ ఒడ్డు వరకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.తదనంతర కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మునుగోటి రవి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని సమస్త జీవకోటికి ప్రాణవాయువు ఇచ్చే మొక్కలను నాటాలన్నారు నేటి ఆధునిక కాలంలో పొల్యూషన్ బాగా పెరిగి మానవ మనుగడ ప్రశ్నార్ధకమయిందని వీటన్నిటికీ సొల్యూషన్ మొక్కలను నాటడమేనని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ శ్రీ హర్ష రాజు మాట్లాడుతూ మనల్ని కనువిందు చేసే పువ్వులు కావాలన్నా మన కడుపాకలి తీర్చే పండ్లు కావాలన్నా మొక్కలు నాటాల్సిందేనని అదేవిధంగా ప్రతి యొక్క విద్యార్థి తమ పుట్టినరోజును ఘనంగా నిర్వహించుకుంటాడని కనీసం తమ పుట్టినరోజు నాడైనా ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మరియు శ్రీవిద్య మేడం డీజీఎం చేతన్ మాదూర్ కోఆర్డినేటర్ కృష్ణారావు ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి మేడం ప్రైమరీ ఇంచార్జ్ మనీ మేడం ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ స్వాతి మేడం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



అక్షర విజేత మరిపెడ

శుక్రవారం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మరిపెడ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, హెల్త్ సబ్ సెంటర్స్ లలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరం ఉన్నచోట వైద్య పరీక్షల క్యాంపు నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని సూచనలను చేస్తూ, గ్రామ పంచాయతీ లు మున్సిపల్ పరిధిలో అన్ని గ్రామాలలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యూలు ప్రకారం సానిటేషన్ నిర్వహించాలని తెలిపారు. అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, ముందస్తుగా తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ ల వివరాలను పరిశీలనా చేస్తూ, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. సాధారణ ప్రసవలను ప్రోత్సహించాలని, మాత శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్ రెడ్డి రంగారెడ్డి అంటేనే అభివృద్ధి

ఇబ్రహీంపట్నం అభివృద్ధికి అన్ని పార్టీలు కలిసి రావాలి.
ఫోర్త్ సిటీ ప్రపంచంలోనే ఒక మహానగరంగా అభివృద్ధి చెందుతుంది.
ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ (ప్రజాభవన్)లో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనలో ఇబ్రహీంపట్నంలోని మండలాలలో గ్రామాలలో రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని, 76 గ్రామపంచాయతీలలో రోడ్లు, డ్రైనేజీ, రేషన్ కార్డులు, ఫంక్షన్స్, ఇవ్వాలనేదే నా సంకల్పం అని ఆయన తెలిపారు. 15 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఇబ్రహీంపట్నం అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందన్నారు. యాచారంలో 20 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, ఇబ్రహీంపట్నం నుండి నాగన్ పల్లి వరకు రోడ్డు, ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలకు 15 కోట్ల మున్సిపల్ నిధులు రాబోతున్నాయని, మల్ రెడ్డి రంగారెడ్డి అంటేనే అభివృద్ధి అని అన్నారు. నేను సీఎంను బతిమిలాడి ఫార్మాసిటీ రద్దు చేయించి ఫోర్త్ సిటీని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానని, ఫార్మా సిటీ లో భూములు కోల్పోయిన వారికి ప్లాట్లు మంజూరు చేశామన్నారు. ఫార్మాసిటీ ఉంటుంది కానీ గ్రీన్ ఫార్మాసిటీ చేయాలి అనేది మా ఉద్దేశం. ఫోర్త్ సిటీ ప్రపంచంలోనే ఒక మహానగరంగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ దూరదృష్టి తో పని చేస్తుందని, వెనుకబడ్డ ఇబ్రహీంపట్నం దీపం కింద నీడలా ఉంది. ఇబ్రహీంపట్నంను అభివృద్ధి దిశగా నడిపించాలని నా సంకల్పం అన్నారు. మేము ఎవరిని దోచుకోలేదు, దాచుకోలేదు అన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధికి అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలన్నారు. వచ్చే మూడు సంవత్సరాలలో నియోజకవర్గంలో కట్టుకున్న వారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాము తుర్కా యంజాల మున్సిపాలిటీకి 100 కోట్లు కేటాయించామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్లకు మిత్తి కట్టడానికి మేము అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డదని, ఇబ్రహీంపట్నంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అభివృద్ధి చేస్తామని, లింగంపల్లి డబల్ బెడ్ రూమ్స్ ను అభివృద్ధి చేసి, కరెంటు, డ్రైనేజీ, ఇతర మనమత్తులు చేసి ఇస్తామన్నారు.

## రజక వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం కాపాడాలి

బెల్లంపల్లి రజకవృత్తిదారులసంఘం ఏర్పాటు



అక్షర విజేత బెల్లంపల్లి

రజకవృత్తిదారుల సంఘం సమావేశం బెల్లంపల్లిలోని తాపీ మేస్త్రీ భవనంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, ఆశయ్య గారు మాట్లాడుతూ రాష్ట్రంలో రజక వృత్తిపై లక్షలాది కుటుంబాలు జీవన సాగిస్తున్నాయని సంక్షేమ పరంగా తగిన సహాయ సహకారాలు ప్రభుత్వం అందించడంలో పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తి చేసుకోవడానికి తగిన ఆధునిక దోబిగాట్లు లేకపోవడం వలన రజక వృత్తిదారులు వృత్తి కోల్పోయి ఉపాధి దెబ్బతింటుందని అన్నారు. మోడ్రన్ ధోబి ఘాట్ నిర్మించాలని అదేవిధంగా, రాజు యువ వికాస పథకం దరఖాస్తు చేసినటువంటి రజకులందరికీ రుణాలు అందించాలని, రజక వృత్తిదారుల అందరికి కూడా 50 ఏళ్లకే పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పథకం రజకులలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాలు రజకులపై జరుగుతున్న సామాజిక అణిచివేత దౌర్జన్యాల నుంచి అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం కూడా చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు సంగేపు హనుమంతు, రాష్ట్ర కమిటీ సభ్యులు ముషికే చందు మంచిర్యాల పట్టణ అధ్యక్షులు పారుపల్లి శ్రీనివాస్, లింగామూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బెల్లంపల్లి రజకవృత్తిదారుల సంఘంనూతన కమిటీని కమిటీఏర్పాటు అయింది . బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడిగా తొటపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి వి.రవి, ఉపాధ్యక్షుడిగా లింగంపల్లి శివసాగర్, బొడ్డుపల్లి శైలజ ,తిరుపతమ్మ కోశాధికారిగా లింగంపల్లి లావణ్య, సహాయ కార్యదర్శి కాలువ కనకమ్మ, ఆర్గనైజర్ కొత్తపల్లి రమణ, బొడ్డుపల్లి శ్రవణ్ ,మరో 8 మంది కమిటీ సభ్యులు ఎంనుకున్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీం జిల్లా రెబ్బెన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి మంత్రి మండలికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ కృతజ్ఞతలు తెలిపారు రెబ్బెన మండల కేంద్రంలోనీ బస్ స్టాండ్ వద్ద నేడు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ పాలాభిషేకం చేశారు అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో సగం ఉన్నా బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించటం వలన సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం ఆవుతుంది అని తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# సామాజిక విప్లవానికి నాంది

కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు రావుల రాంబాబు, టౌన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఏఐసిసి రాష్ట్ర అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిరూపితమైందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మాజీ కౌన్సిలర్స్ గండూరి రమేష్, అనంతుల యాదగిరి, రాపర్తి శ్రీనివాస్, సిరివెల్లి శబరి నాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, కుమ్మరికుంట్ల వేణు, నాగుల వాసు, రుద్రంగి రవి, గడ్డం వెంకన్న, ఆలేటి మాణిక్యం, అన్నమయ్య రాము, కోల నాగరాజు బొడ్డు సాయి, సాజిత్ (నీడ్స్) పంతంగి దశరథ, మాద నవీన్ గౌడ్, బొజ్జ సంజయ్, చెరుకు రాము, జానీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలిపాక ఆదివాసిలకు రోడ్లు నిర్మాణ పనులు చేపట్టాలి....?

ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శికసతీష్




అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:

ములుగు (జిల్లా) వెంకటాపురం (మం) తిప్పాపురం గ్రామపంచాయతీలోని కలిపాక గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ ఏజెన్సీ ప్రాంత పరిధిలోని ఆదివాసులు నివసిస్తున్న కలిపాక గ్రామం నుండి పెంకవాగు వరకు కల్వర్టు,రోడ్డు లేక స్కూలు ఉండి ఉపాధ్యాయులు రాక అక్కడ పిల్లలకు చదువు చెప్పేవారు లేక పుట్టఒకరు చెట్టుకు ఒకరు వాగులు, వంకలు,అడవుల వెంట తిరుగుతూ వాళ్ల భవిష్యత్తు ఆగోమ్య గోచరంగా ఉందని వాపోయారు. కలిపాక గ్రామ ఆదివాసులు గత 50 సం,ల నుండి నివసిస్తూ ఉన్న రోడ్డు నిర్మాణ పనులు లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి అని మండిపడ్డారు. కలిపాక ఆదివాసీల ప్రజల వైద్య నిమిత్తంలో అత్యవసర పరిస్థితుల్లో కలిపాక గ్రామం చుట్టూ వాగు ఉండటంతో వాగు దాటే సమయంలో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. కలిపాక ఆదివాసుల ప్రాణంపై గ్యారెంటీ లేని బ్రతుకులు పాలక ప్రభుత్వాలు కల్పించాయని దుయ్యబట్టారు. తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కలిపాక గ్రామ ఆదివాసుల సమస్యలను గాలికి వదిలేసి విధులకు సక్రమంగా హాజరు కాని తిప్పాపురం గ్రామపంచాయతీ సెక్రటరీ ని సస్పెండ్ చేయాలని కోరారు. ఆదివాసి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులకు ఎన్ని సార్లు దరఖాస్తులు పెట్టిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కలిపాక గ్రామ ఆదివాసులకు కల్వర్టు,రోడ్డు నిర్మాణ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నాలు,రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,మీడియం రమేష్, బాడిశ రామక్క,కుంజ బాలమ్మ , మీడియంసంగీత, మీడియం సత్యవతి, కుంజ మల్లేష్ , మీడియం ప్రియాంక, మీడియం పూర్ణ, మీడియం ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీపై రాస్తారోకో -రెబ్బెన పిఎసిఎస్ వద్ద ఉద్రిక్తత



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన పిఏసిఎస్ లో యూరియా అందుబాటులో ఉండగా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు రైతులు నిరసనగా జాతీయ రహదారిపై శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు విషయం తెలుసుకున్న పోలీసులు రైతులను నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు ఈ పాస్ మిషన్ పనిచేయకపోవడంతో యూరియా పంపిణీని నిలిపివేసినట్లు పిఏసిఎస్ అధికారులు తెలిపారు

# తూటాలైనా ఎదిరిస్తాం-టైగర్ జోన్‌ను అడ్డుకుంటాం

**ఆదివాసుల హక్కుల కోసం తీవ్ర పోరాటానికి సిద్ధం**
**జీవో నెం.49 ఉపసంహరణే మా ప్రధాన డిమాండ్**
**ఆదివాసి హక్కుల పోరాట సమితి**
**తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వెడమ్ భగవంరావు**



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

అమాయక ఆదివాసిలను అడవి నుండి తరిమేయాలని చూస్తే తూటాలైనా ఎదిరిస్తాం కానీ టైగర్ జోన్ ను అడ్డుకుంటామని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వైడమ్ భగవంతరావు స్పష్టం చేశారు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

ప్రభుత్వం మాకు ముందుగానే సంకేతాలు ఇచ్చినట్లయితే మేం సంయమనం పాటించగలుగుతాం కానీ ఆ సంయమనాన్ని పరీక్షించడానికి ప్రయత్నిస్తే మాత్రం ఆదివాసీలు తీవ్ర స్థాయిలో ప్రతిఘటనకు సిద్ధమని ప్రభుత్వం జీవో నెం. 49ని ఆదివాసుల అనుమతి లేకుండా అమలు చేయాలని చూస్తే తిరుగుబాటే మా మార్గమని అసిఫాబాద్ జిల్లాను టైగర్ కారిడార్‌గా మార్చాలనుకోవడం తగదని, ఇది ఇక్కడి ఆదివాసుల, బడుగు, బలహీన వర్గాల జీవన హక్కులకు వ్యతిరేకమన్నారు. ప్రభుత్వానికి జంతువులపై ఉన్న ప్రేమ ఆదివాసులపై లేదని తీవ్రస్థాయిలో విమర్శించారు జీవో 49ని వెంటనే ఉపసంహరించాలని లేకపోతే ప్రజా రహిత పాలనపై ఉద్యమాలను పెనుగుల్లల్లా పేల్చుతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమాలపై కార్యాచరణ

జూలై 14న తిర్యాణి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు తహసీల్దార్ ఫారెస్ట్ రేంజర్‌కు వినతిపత్రాలు అందజేసి తమ నిరసన తెలియజేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా.డి వి న ల్ అధ్యక్షులు గేడం సుభాష్ తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెందోర్ దర్మ మండల అధ్యక్షులు తొడసం భాస్కర్ గేడం సోనేరావు సర్ మేడి అచ్యుత్ రావు మాదవి రాములు అర్కా మోరలి గంగారాం వివిధ ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు

# ప్రజలకు చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలి

- నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి...
- యువతకు మత్తు పదార్థాల వలన కలిగే
- అనర్థాలపై, సైబర్ నెరలపై చైతన్యాన్ని తీసుకురావాలి...
- వార్షిక తనిఖీల్లో భాగంగా కోనరావుపేట
- పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ మహేష్ బి.గితే...
- కోనరావుపేట పోలీస్ స్టేషన్ అధికారుల, సిబ్బంది పని తీరు భేష్...






అక్షర విజేత, కోనరావుపేట / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం కోనరావుపేట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు. పోలీసులు నేరాల నియంత్రణే లక్ష్యంగా గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారిస్తూ గ్రామాలను తరచు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న కేసులు, కోర్టు కేసులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5 ఎస్ అమలు చేసిన తీరు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీలు వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ, అధునాతన టెక్నాలజీ పై అధికారులకు, సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తరచు గ్రామాలు పర్యటిస్తూ ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులకు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు. బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది, అధికారులు పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలోని చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడి షీటర్స్, హిస్టరీ షీటర్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కఠినతరం చేస్తూ తరచు తనిఖీ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నేరాల నియంత్రణపై చైతన్య పరచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. మల్కపేట గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలసి మొక్కలు నాటిన అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టు ప్రారంభించి వారితో కలసి వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద మధ్య తరగతి ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి


ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది...
కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేసి 19 లక్షల 46 వేల 500 రూపాయల విలువ గల 40 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజల కు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖిలాషాపూర్ ఎంపీపీస్ పాఠశాలను సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మెన్ మారజోడు రాంబాబు



అక్షర విజేత:రఘునాథపల్లి:

రఘునాథపల్లి మండలంలోని కిలాశాపూర్ గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలను జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు శుక్రవారం సందర్శించడం జరిగింది.

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషిచేసిన హెచ్ ఎమ్ ఆలేటి యాదవ రెడ్డి ఉపాధ్యాయ బృందమును వారు చేసిన కృషిని అభినందించి సన్మానం చేశారు. పాఠశాలకు కావలసిన అవసరాలను అడిగి. తెలుసుకున్నారు తల్లిదండ్రులు శ్రమదానంతో నిర్మిస్తున్న తరగతి గదుల పరిశీలించి పాఠశాల లో ప్రజల భాగస్వామ్యంను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు కావలసిన అవసరాలు అదనపు తరగతి గదులు ప్రహరీ గోడ నిర్మాణము విద్యార్థుల సంఖ్యకు సరిపడిన టాయిలెట్స్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఏర్పాటు చేయవలసిందిగా పాఠశాల ప్రదోపాధ్యాయులు మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మారజోడు రాంబాబు మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం సమస్యలను మాజీ ఉపముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జగదీశ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రావి గౌడ్, నాయకులు తోటకూర రమేష్, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, గొరిగే రవి,యూత్ అధ్యక్షులు మంగు రామకృష్ణ రంగు సంతోష్ గౌడ్, బండ మీది కుమార్,మీసాల వీరన్న, శాగా కుమార్, రాపాక కుమార్ కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**విద్యార్థులు ప్రాధమిక పాఠశాల నుండే తెలుగు,ఇంగ్లీషులో పట్టు సాధించాలి.**
**అంగన్వాడీ కేంద్రాలలో పరిశుభ్రత పాటించాలి.**
**సూర్యాపేట మండలం బాలెంలలో ఆకస్మిక తనిఖీలు చేసిన.**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శు క్రవారం బాలెంల పల్లె దవాఖాన ను తనిఖీ చేసి రికార్డు లను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకి అందుబాటులో ఉండాలని అన్నారు.రక్త హీనతతో భాధపడుతున్న పేషెంట్స్ ఎంత మంది ఉన్నారు వాళ్ళ చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ ఆవరణలోని వాటర్ ట్యాంక్ ని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా క్లీన్ చేయాల్సిందిగా గ్రామ కార్యదర్శిని అదేశించారు.వ్యాధి నిరోధక టీకాలు వేసే రోజు పేషెంట్స్ వచ్చినపుడు కూర్చోడానికి కూడా వీలు ఉండట్లేదు అని డాక్టర్ చెప్పగా వెంటనే వెయిటింగ్ షెడ్ నిర్మించాలని గ్రామ కార్యదర్శిని అదేశించారు ఇట్టి నివేదికను రెండు రోజులలో ఇవ్వాలని ఆదేశించారు.

తదుపరి బాలెంల ప్రాధమిక పాఠశాల సందర్శించి సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి నాలుగవ తరగతి క్లాస్ లోకి వెళ్లి సుశాంత్ అనే విద్యార్థిని ఇంగ్లీష్, అనుష్క అనే బాలికను తెలుగు చదివించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి తెలుగు, ఇంగ్లిష్ భాష లలో పట్టు సాధించాలని అన్నారు. టాయిలెట్స్ శు భ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ లేకుండా చూడాలని, నీరు నిల్వ ఉండే గుంటలను మట్టి పోయించాలని పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు.తదుపరి అంగన్వాడి కేంద్రం సందర్శించి సెంటర్లో ఎంత మంది పిల్లలు ఉన్నారు వారికి అందుతున్న మెనూ వివరాలు తెలుసుకున్నారు. తదుపరి పిల్లల చేత పదాలు చదివించారు కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ అంగన్వాడి కేంద్రంగా మార్చుటానికి ప్రతిపాదనలు పంపాలని , టాయిలెట్స్ ఎత్తు పెంచుకోవాలని, వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి మణిరత్నం, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ నీరజలత, ఉపాధ్యాయులు రేణుక, ఎల్లమ్మ అంగన్వాడీ టీచర్ నాగమ్మ, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం అందే వరకు 'భూ' పోరాటం ఆగదు ఫ్యాబ్ సిటీ భూనిర్వాసితులు

ఆర్ డి ఓ కార్యాలయం ముందు నిరసన తెలిపిన 'భూ' బాధితులు




అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫ్యాబ్ సిటీలో భూములు కోల్పోయిన రావిర్యాల, జన్నాయి గూడ రైతులు.గత 22 సంవత్సరాలుగా రైతులు భూములు కోల్పోయి,ఉపాధి లేక ఆందోళన చెందుతున్నారు.సంవత్సరాల తరబడి అధికారుల చుట్టూ, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న పలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం కందుకూరు ఆర్ డి ఓ కార్యాలయానికి దాదాపు 100 మంది రైతులు కార్యాలయానికి వెళ్లగా ఆర్ డి ఓ లేకపోవడంతో డి.టి ఆఫీసర్ రాజేశ్వరిని కలిసి రైతులు పడుతున్న గోస తెలిపారు.ఆర్ డి ఓ కు సమాచారం ఇవ్వగా ఈ రోజు కలవడానికి కుదరదు అనడంతో రైతులు ఆర్ డి ఓ కార్యాలయం ముందు రైతులకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ నిరసన తెలుపడంతో సమాచారం అందుకున్న కందుకూరు పోలీసులు రైతులకు నచ్చజెప్పడంతో నిరసనను నిలిపివేసిన రైతులు ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

# రఘునాథపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

**ముఖ్య అతిథిగా డా. తాటికొండ రాజయ్య**



అక్షర విజేత:రఘునాథపల్లి:

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో శుక్రవారం నిర్వహించిన ముఖ్య సమావేశంనికి మండల కన్వీనర్ ముసిపట్ల విజయ్ అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలి. ప్రజల అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేసిన పార్టీగా బీఆర్ఎస్‌కు మాత్రమే ఓట్లు అడిగే హక్కు ఉంది" అని స్పష్టం చేశారు.

గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ గత 17 నెలల్లో ప్రజలకు ఏమీ చేయకుండా, బీఆర్ఎస్ ప్రారంభించిన పథకాలనే కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.రాజకీయ జీవితమే వెన్నుపోట్ల చరిత్రగా మిగిలిపోయినా కడియం శ్రీహరి ఒక్క పార్టీకి కూడా ఆయన పూర్తి నిబద్ధత చూపలేదు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడే ఉంటూ, పదవుల కోసం పార్టీలు మార్చడం ఆయనకు అలవాటుగా మారిందని అన్నారు. ఆయన చేసిన మోసాలను ప్రజలు తేలికగా మరిచే స్థితిలో లేరు," "కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలను చాలా సార్లు మోసం చేశారు. ఆయన వల్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా అసంతృప్తిగా ఉన్నారు. ఆయన పరిస్థితి ఇప్పుడు చచ్చిన పాము లాంటిదే అని అన్నారు.అందరూ కలసి కట్టుగా పని చేసి, పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించాలి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు వై కుమార్ గౌడ్, గూడా కిరణ్ కుమార్,పెండ్లి మల్లారెడ్డి, ఆకుల రమేష్, ద్యావెర యాదయ్య,మినుముల శ్రీనివాసరెడ్డి,కావటి రాజయ్య, కుర్ర రాజేందర్ నాయక్ మండల స్థాయి నాయకులు, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి అందరూ సంఘటితంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.

అక్షర విజేత, తాండూరు



ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదేస్ఫూర్తితోటి సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలు ప్రయత్నాల మూలంగా ఈరోజు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే ఆర్డినెన్స్ సాధించుకోగలిగామని ఇది ప్రజా విజయమని తెలంగాణ జన సమితి అభిప్రాయపడుతుంది తెలంగాణ సాధించుకుంటే రాష్ట్రంలో సామాజిక న్యాయానికి అడుగులు పడతాయని జయశంకర్ నాడు తాను ముచ్చట్లో చెప్పినట్టుగానే ఈరోజు అడుగుల దిశ మొదలైందని మేం భావిస్తున్నాం. గత పది ఏళ్ల కాలంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి టిఆర్ఎస్ సామాజిక న్యాయానికి తూట్లు పొడిచింది అని 32 శాతం రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గించి బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా చేసింది. ఈ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సాహసో పేతమైనది ఈ సాహసోపేత నిర్ణయాన్ని తెలంగాణ జన సమితి అభినందిస్తుంది. ఈ నిర్ణయాన్ని శాస్త్రీయంగా అమలులోకి తీసుకురావాలని తెలంగాణ జన సమితి కోరుతుంది.

అభినందనలతో
యస్. సోమశేఖర్.
తెలంగాణ జన సమితి తాండూర్ ఇంచార్జ్.

## సూర్యగిరి ఎల్లమ్మ ప్రధాన రహదారి తొందరగా పూర్తి చేయాలి కమిషనర్‌కి వినతిపత్రం



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల గ్రామంలో ఉన్నటు వంటి శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానం కు వెళ్లే ప్రధాన రహదారి అతి తొందరగా పూర్తి చేయాలని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్,కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఎందు కనగా బోనాల ఉత్సవం రావడంతో అమ్మవారి భక్తులు ఇబ్బందులు పడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారు కోట గల రాజ్ కుమార్ సౌకుండ్ల యాదయ్య బోధ పాండురంగారెడ్డి మునుగని రాజు గోనమోని బాలరాజ్ ఎరుకలి రామస్వామి తోడేటి గోవర్ధన్ రెడ్డి నారాయణరెడ్డి బుసరా గారి స్వామి, పాల్గొన్నారు,

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన అధికారులు

అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలంలోని లంబాడి పెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో,నూకపల్లి మోడల్ స్కూల్లో,కస్తూర్బా గాంధీ పాఠశాలలో మరియు గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని శుక్రవారం ఎమ్మార్వో వసంత,ఎంపీడీవో స్వాతి,ఎంపీ ఓ ప్రవీణ్,ఎంఈఓ జయ నరసింహారావు డిప్యూటీ తాసిల్దార్ నీతు ఆర్ఐ తిరుపతి భోజనం యొక్క నాణ్యతను పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేశారు.



## పేదవారి కళను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం.

యరాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణం పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పేదవారి సంక్షేమమే ధ్యేయం గా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటా నని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎంపిడిఓ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం పట్ల హర్షం




అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ఉండ్రుగొండ గిరిదుర్గం చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిరూపితమైందన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు.బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, నిమ్మల శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, జ్యోతి కరుణాకర్, నేరెళ్ల మధు ఫారూఖ్, పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్, యాట వెంకన్న,శ్రీధర్,ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత, చొప్పదండి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార పుట్టినరోజు సందర్భంగా బిజెపి చొప్పదండి పట్టణశాఖ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆద్వర్యం లో స్థానిక తెలంగాణ చౌరస్తాలో కేట్ కటింగ్ చేసి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ జనహృదయ నేత, పేదల పెన్నిది కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు 20 వేల సైకిల్లను అందించాలన్న గొప్ప ఆలోచనకు శ్రీకారం చుట్టిన ఘనత కేవలం బండి సంజయ్ కే దక్కిందని వారు అన్నారు. సామాన్య కార్యకర్త నుండి ఆయన ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని నేడు మంత్రిగా ఎదిగినా పేద ప్రజలకు ఏది అవసరమో తెలిసిన గొప్ప నాయకుడు ఆయన అని, అలాంటి నాయకుని జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కార్యకర్తలందరం కలిసి చొప్పదండి మున్సిపాలిటిలోని పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లను అందించి, అధికారులకు మరియు సిబ్బందికి సీట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మేనేజర్ ప్రశాంత్, అంజయ్య బిజేపీ నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, రాజన్నల రాజు, గుండేటి శివశంకర్, సంగ నరేష్, జిట్ట కుమార్, గుర్రం సమర్ రెడ్డి, అనుకారి సాయికృష్ణ, కోటగిరీ ప్రశాంత్, గంగు సంపత్, మెడిచెలిమి చంద్రయ్య, అర్థవెల్లి శ్రీనివాస్, సంతోష్ గుప్తా, సిరిపురం గంగారాం, సులువ సంతోష్, స్వర్గం కళ్యాణ్, జాగిరి రాజేందర్, బొడిగే ఆదిత్య, గడ్డం రమేష్, దూస రాజు, రంజిత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# సరస్వతీ పుత్రికకు ఆర్థిక సహాయం చేసిన చల్లా లక్ష్మీకాంత్

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

జిల్లా కేంద్రములోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గుమస్తాగా పనిచేసిన జనార్ధన చారి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుమార్తె కన్నోజు సిరి చందన ప్రతిభా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది. చదువుకు భారం కావడంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ను సంప్రదించడముతో శుక్రవారం ఆయన కార్యాలయంలో రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలోనే ఆత్మసంతృప్తి కలుగుతుందని తెలుపుతూ, ఉన్నత చదువు లు చదివి వృద్ధి లోకి వచ్చిన తరువాత, తమ బాధ్యతగా కష్టంలో ఉన్న పేద తమ వంతు సాయం చేయాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ



అక్షర విజేత,చొప్పదండి

చొప్పదండి మండలం పరిధిలోని గుమ్లపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రైమరీ పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా విద్యార్థు లందరికీ తాజా మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగినది బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అంచలంచెలు ఎదిగిన బండి సంజయ్ కుమార్ లాగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఏదో ఒక రంగంలో ముందుకెళ్లాలని కోరారు అదేవిధంగా బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల లందరికీ తన సొంత ఖర్చులతో సైకిలను పంపిణీ చేయడం జరుగుతుంది రాబోయే రోజుల్లో సంజయ్ కుమార్ ఉన్నత పదవులకు ఎదగాలని కొనియాడారు పాఠశాల విద్యార్థులందరూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కొలపురి కార్తీక్ బద్దెనపల్లి రాజేందర్ కర్ర కాంతం గద్దతిర్మల్ అమని గంటి మహేష్ కోట శ్రీనివాస్ గడుగు కొమురయ్య శ్రీనివాస్ శంకరయ్య ఆనందం చిర్ర వెంకటేష్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మటన్ చికెన్ దుకాణాలను తొలగించాలని విద్యార్థులు నిరసన

అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల వద్ద ఉన్న మటన్, చికెన్ దుకాణాలను తొలగించాలని విద్యార్థులు మున్సిపల్ కార్యాలయంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మటన్, చికెన్ వ్యర్థాలను పాఠశాల ఆవరణలో పడేస్తున్నారని, దీంతో దుర్వాసన బాగా వస్తుందని, ఆ వ్యర్థాల కోసం కుక్కలు పాఠశాల ఆవరణలోకి రావడంతో విద్యార్థులు భయాందోళన గురవుతున్నారని తెలిపారు. దీనికి తోడు రాత్రిపూట పాఠశాలలో ఆవరణలో యదేచ్ఛగా మద్యం సేవిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు ఓట్లతో దెబ్బలు గ్యారెంటీ

**కొరడా దెబ్బలు కొట్టడానికి ఇది రాచరిక ప్రభుత్వమా?**
**క్లబ్బులు, పబ్బుల నుంచి సీఎం సీటు ఎక్కిన సంగతి మరవద్దు.**
**జర్నలిస్టులకు సారీ చెప్పాలి.**
**సాగునీటి జలాలపై కాంగ్రెస్ నేతలకు కనీస అవగాహన లేదు.**
**కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డిపై చర్చకు వస్తరా?**
**శాసనసభకు వస్తరా? చెప్పండి..**
**మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఫైర్.**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు ఉన్మాద భాష మాట్లాడుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వాడే భాష, దూషణలను హైకోర్టు సుమోటోగా తీసుకొని విచారించాలని కోరారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఇలాంటి మాటలు మాట్లాడుతున్నందుకు ప్రజలు రాజకీయంగా మీకు ఓట్లతో దెబ్బలు కొడతారని హెచ్చరించారు. కొరడా దెబ్బలు కొట్టడానికి ఇది రాచరిక ప్రభుత్వమా? రేవంత్‌రెడ్డి ఏమైనా రాజా? అని ప్రశ్నించారు. ప్రెస్‌క్లబ్‌లు ప్రజాస్వామ్య వేదికలని, అక్కడినుంచే వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి క్లబ్బులు, పబ్బులు అని నీచభాష మాట్లాడటం తగదని హితవుపలికారు. భేషరతుగా జర్నలిస్టులకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి మాట్లాడేదంతా తెలంగాణ వ్యతిరేక శక్తుల ఆనందం కోసం, వారిని సంతృప్తి పరచడం కోసమేనని సగటు తెలంగాణ ప్రజలకు అర్థం అవుతున్నదని చెప్పారు. తెలంగాణభవన్‌లో గురువారం రాష్ట్ర కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆంజనేయగౌడ్, బీఆర్ఎస్ నేతలు విద్యాసాగర్, కురువ విజయ్‌తో కలిసి నిరంజన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదని, అంకెలు, రంకెలు, నిందారోపణలు, దూషణల సమావేశమని దుయ్యబట్టారు.

## ఎక్కడ చర్చిద్దాం.. ఎల్బీ స్టేడియమా? శాసనసభా?

కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులపై ఎల్బీ స్టేడియమా? లేదా శాసనసభా? ఎక్కడ చర్చ చేద్దామో చెప్పండని నిరంజన్‌రెడ్డి సవాల్ విసిరారు. అంతకంటే ముందు ఆయా ప్రాజెక్టులను మీడియా, రైతులతో కలిసి సందర్శించి వద్దామని సూచించారు. నీళ్లు వాడే ఉపాయం లేక కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం తెలంగాణను అపాయంలోకి నెడుతున్నదని మండిపడ్డారు. 'మాక్ అసెంబ్లీ పేరుతో వెటకారం మాటలు మాట్లాడతారా? మీకు



చిత్తశుద్ధి ఉంటే ఎల్బీ స్టేడియంలో చర్చ పెట్టండి.. అసెంబ్లీలో పెట్టండి.. మా నాయకులు వస్తారు. మీకు చేతనైతే మీరు ఎంతసేపు మాట్లాడతారో మా నాయకులను అంత సేపు మాట్లాడనివ్వండి. దమ్ముంటే మైక్‌కట్ చేయకుండా ఉండండి. మీ వాదన నిజమైతే ప్రజలే చెప్తారు. దానికి కేసీఆర్ ఎందుకు? రాష్ట్ర ప్రయోజనాల కోసం మీరు కట్టుబడే చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ సహకరిస్తుంది' అని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరైనా చర్చకు రావాలని సవాల్ విసిరింది రేవంత్‌రెడ్డేనని, ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్ చర్చకు వచ్చిన తర్వాత 'నేను సవాల్ విసరలేదు.. సూచన చేశాను' అంటూ సీఎం మాట మార్చారని మండిపడ్డారు.

## ఉత్తమ్ మాటలు బాధ్యతారాహిత్యం

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 పూర్తయినా మిగిలిన 10పనులను ఉద్దేశపూర్వకంగా పకన పెడుతున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టును ఆరు టీఎంసీల నీటి లభ్యత ఉన్న జూరాల కింద నిర్మించాల్సిందని ఉత్తమ్‌కుమార్ మాట్లాడటం బాధ్యతారాహిత్యమని దుయ్యబట్టారు. జూరాల పరిధిలో ఉన్న ప్రాజెక్టులకే సరిపడా నీళ్లు అకడ అందుబాటులో లేవని, దానిని గమనించే కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో పెట్టారని గుర్తుచేశారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోకుండా రేవంత్‌రెడ్డి సర్కారు ఏపీకి సహరిస్తున్నదని విమర్శించారు. బనకచర్ల విషయంలో మొద్దునిద్ర పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తట్టిలేపింది హరీశ్‌రావేనని చెప్పారు. దీంతో ప్రభుత్వం మొకుబడిగా కేంద్రానికి లేఖలు రాసిందని, కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి అపాయింట్‌మెంట్ ఇచ్చినా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు కలవకుండా వెనకి వచ్చారని ప్రశ్నించారు. చంద్రబాబు ఆదేశాల మేరకే అపాయింట్‌మెంట్‌ను రద్దు చేసుకున్నారని విమర్శించారు.

## అదొక మానసిక రుగ్మత

ఇంజినీరింగ్ అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును తూలనాడటం మానసిక రుగ్మతేనని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రోజుకొక కుహనా మేధావితో పత్రికల్లో కాళేశ్వరం పనికిరానిది అంటూ వ్యాసాలు రాయిస్తున్నారని మండిపడ్డారు. కుంగిన రెండు పిల్లర్లను పునరుద్ధరించకుండా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి బనకచర్ల ప్రాజెక్టను అడ్డుకోకుండా చంద్రబాబుకు సహకరిస్తూ కేసీఆర్ రావాలంటూ సంసారహీనంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# బ్రిడ్జి పైనుండి దూకి పెద్దవాగులో ఒకరు గల్లంతు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురంభీం జిల్లా కాగజ్ నగర్ మండలం అందవెల్లి పెద్దవాగు బ్రిడ్జి పైనుండి దూకి బట్టుపల్లి జీడిచెను గ్రామానికి చెందిన ఎస్పీఎం కాంట్రాక్టర్ ఉద్యోగి మీడుగొండ పోచయ్య అనే కార్మికుడు శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డారు స్థానికుల వివరాల ప్రకారం కుటుంబ తగాదాలతోనే పెద్దవాగులో దూకి ఉంటాడని గ్రామస్తులు తెలుపుతున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ళ సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




అక్షర విజేత యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు,42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ నిర్ణయించ డంతో, ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ మహేష్ కుమార్ గౌడ్ ,చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియడం జరిగింది..ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ , మండల పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ సంఘాల నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాడ వద్ద నవజాత శిశువు లభ్యం, కాపాడిన పోలీస్ అధికారులు

**పోలీస్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ప్రజలు**

అక్షర విజేత బిచ్కుంద



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని పెద్ద దేవాడ వద్ద అప్పుడే పుట్టిన నవజాత శిశువును రోడ్డుపై పడేసి వెళ్లిపోయారు. బిచ్కుంద పోలీస్ అధికారులు ఆ శిశువును చూసి వెంటనే పుల్కల్ పిహెచ్ కి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాన్సువాడ ప్రభు త్వాసుపత్రికి తరలించినట్టు ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు. అంగన్వాడి సిడిపిఓ వారికి అప్పగించగా, ఆ శిశువును శిశు సంరక్షణ శాఖ వారికి అప్పగించడం జరిగిందన్నారు. బాన్సువాడ ప్రభుత్వ ఆ చికిత్స పొందుతుంది. శిశువును కాపాడినందుకు పోలీసు అధికారులకు బిచ్కుంద మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిచిత్రపటానికి పాలాభిషేకం

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వంనికి ధన్యవాదాలు**
**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు**




అక్షర విజేత మహేశ్వరం

ప్రభుత్వం క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, ఆధ్వర్యంలో తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ కందుకూర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది.. సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే,కి,బిసి రిజర్వేషన్లు అంశానికి ముందడుగు వేసి అందరిని తట్టి లేపిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,కి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించాము ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ సరికొండ మల్లేష్ . మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి, మండల కోఆర్డినేటర్ అఫ్జల్ బేగ్ . మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఢిల్లీ శ్రీధర్ డైరెక్టర్ యుగంధర్ గౌడ్. సీనియర్ నాయకులు అజీజ్. బొక్క సంజీవరెడ్డి. శేఖర్ గౌడ్. వరికుప్పల బాబు. దర్శన్. పాండురంగారెడ్డి. గాదె కుమార్. మోటి రమేష్. పాముల కృష్ణ. మహేందర్. చిందం శ్రీకాంత్. జగదీష్ కురుమ. బంటారం శ్రీనివాస్ గౌడ్ గాండ్ల నవీన్ మహేందర్.బురన్. తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయినపల్లిలో గుటూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

గుటూరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జి.వి రమణ,అభ్యుదయ ఫౌండేషన్ కార్య నిర్వాహకులు గౌరీశెట్టి లీలా ప్రకాష్,రాణి రుద్రమదేవి సభ్యుల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా చైర్మన్ డాక్టర్ రాజేశ్వర్ రావు సహకారంతో ఓల్డ్ బోయినపల్లిలో గల హస్మాత్ పేట్ వద్ద గల అభ్యుదయ ఫౌండేషన్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ఉచితంగా సాధారణ ఆరోగ్య పరీక్షలు,దంత సమస్యలు,షుగర్, బీపీ, థైరాయిడ్ వంటి ఆరోగ్య సమస్యలపై ఉచితంగా ప్రజలకు, అభ్యుదయ ఫౌండేషన్ స్కూల్ విద్యార్థులకు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓజోన్ హాస్పిటల్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా సంయుక్తంగా వైద్య శిబిరంలో డాక్టర్ షీఫాలి, చంద్రిక, శైని వైద్యులు, రమ్య, శిరీష నర్సులు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# బండి సంజయ్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

**- ఖమ్మంలో రక్తదానం, అన్నదానం**
**- గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ**
**బీజేపీ నేతల మానవతా కార్యక్రమం.**

అక్షర విజేత ఖమ్మం:

కేంద్రమంత్రి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలో విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక బాధ్యతను ప్రతిబింబించేలా పార్టీ నేతలు పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజల్లో మానవతా సందేశాన్ని విస్తరించారు.

ఈ సందర్భంగా ఖమ్మం రక్షా హాస్పిటల్‌లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. మహిళా ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు, వైద్య నిపుణులు గర్భిణీలకు ప్రొటీన్లు, విటమిన్‌లతో కూడిన ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం అదే హాస్పిటల్ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి యువతను రక్తదానానికి ప్రోత్సహించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో






రక్తదానం చేసి సేవా కార్యక్రమాన్ని మరింత ఉజ్వలంగా మార్చారు. అదేవిధంగా

ఖమ్మం నగరంలోని కాలువొడ్డు ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలకు ఉచితంగా భోజనం అందిస్తూ, పేదల పాలిట ఆదరణీయంగా నిలిచారు. అన్నదానం అనంతరం బండి సంజయ్ జన్మదిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తల మధ్య ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ కార్యక్రమాల్లో భాజపా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. “బండి సంజయ్ ప్రజల ఆత్మవిశ్వాసానికి చిహ్నం. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరవ్వాలనే ఆయన ఆశయాన్ని మనమంతా నెరవేర్చాలి,” అని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, సన్నీ, ఉదయ ప్రతాప్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు, కార్యకర్తలు, పలువురు జిల్లా, రాష్ట్ర నాయకులు ఈ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

# ఆషాఢ మాసం గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళలు అందరినీ ఆప్యాయతతో పలకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళలు పాటలతో సందడి చేస్తూ కార్యక్రమాన్ని సంతోషంగా జరిపారు. జానపద గీతాలు, ఆటపాటల మధ్య గోరింటాకు వేడుకలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోరింటాకు వేయడం అనేది స్నేహానికి, ప్రేమకు, శుభానికి ప్రతీక. ఈ సాంప్రదాయం మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది. ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలు ప్రతి ఒక్కరి కుటుంబానికి ఆనందం, ఆయుష్షు, ఆరోగ్యం తీసుకురావాలి” అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై, ఆనందంగా గడిపారు. కార్యక్రమం అంతటా హర్షాతిరేకాలు, ఉత్సాహంతో కార్యక్రమం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, సిద్దాల లావణ్య బీరప్ప, లలిత జగన్, విజయలక్ష్మి, భీమిడి స్వప్న జంగారెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, గుర్రం ప్రసన్న వెంకటరెడ్డి, జనగా భారతమ్మ కొమురయ్య యాదవ్, ఇందిరా దేవేందర్, సుర్వి లత, నిర్మల, గాయత్రి, ఊర్మిళా రెడ్డి, సునీత రెడ్డి, స్వప్న రెడ్డి, శారద, మచ్చ రోహిణి రమేష్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, తదితర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# పొలానికి అడ్డుకంచగా వేసిన గుర్తు తెలియని దుండగులు.

పక్కనే మద్యం సీసాలు, 26 కడ్డీలు ధ్వంసం.
ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితుడు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

పోచారం గ్రామంలో పొలానికి అడ్డుగా వేసుకున్న కంచెను ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టపరింపైన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళ్తే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో మా యొక్క సర్వే నెంబరు 196 లో గల భూమికి అడ్డుకంచె 26 కడీలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసము చేశారు. ఈ విషయంపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో డోర్న కృష్ణ రెడ్డి తండ్రి పెంటా రెడ్డి వయసు 73 సంవత్సరాలు రిటైర్డ్ టీచర్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మా పొలం కు వేసుకున్న కంచెను ధ్వంసం చేశారని వంశమైన కడ్డీలు విలువ సుమారుగా 40,000/- నుంచి 50,000/- వరకు ఉంటుందని, ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు తాగిన మైకంలో చేసినట్లు పక్కన ఉన్న మద్యం బాటిల్లను ఆధారంగా అర్థమవుతుందని, నాకు జరిగిన ఈ అన్యాయానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆపదలో ఉన్న కూన సాయి బాబా కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన బాల్య స్నేహితులు

వైద్య ఖర్చుల కోసం లక్షా ఎనిమిది
వేల ఐదు వందలరూపాయల ఆర్థిక సహాయం అందజేత.



అక్షర విజేత: చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో తమ తోటి స్నేహితుడు కూన సాయి బాబా అనారోగ్యానికి గురైతే బాల్య స్నేహితులు స్పందించి అంతా కలిసి వైద్య ఖర్చుల కోసం ఒక లక్షా ఎనిమిది వేల ఐదు వందలరూపాయలను, హైదారాబాద్ లోని హస్పిటల్ లో ఉన్న అతని భార్య కూన రజిత కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారి మిత్రులు మాట్లాడుతూ చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన కూన సాయి బాబా కు ఇటీవల బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి తీవ్ర అనారోగ్యంనకు గురై ,హైదారాబాద్ లోని యశోద ఆసుపత్రిలో అడ్మిట్ కావడంతో డాక్టర్లు తక్షణమే ఆపరేషన్ చేయాలని అందుకు లక్షల్లో ఖర్చు అవుతుందని చెప్పడంతో సాయి బాబా ను ఎలాగైనా బ్రతికించుకోవా లనే ఆకాంక్షతో అప్పులు తెచ్చి ఆపరేషన్ చేయించారు.. ఇప్పటికే దాదాపుగా 20 లక్షలు ఖర్చు అయ్యాయని, కూన సంపత్ భార్య రజిత తెలిపారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన సాయిబాబా కు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో బ్రతుకుదెరువు కోసం కరీంనగర్ వెళ్లి ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేసుకుంటూ తన భార్యను, ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని,తన భార్య కూడా కుట్టు మిషన్ కుడుతూ బ్రతుకుతున్నారని తెలిపారు. 1997-1998 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మిత్రులు సాయి బాబా అనారోగ్య పరిస్థితి తెలుసుకొని, వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు అందరు కలసి ఒక లక్షా ఎనిమిది వేల,ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని సాయి బాబా భార్య రజితకు అందజేసి,చికిత్స పొందుతున్న సాయిబాబాను చూసి ఆరోగ్య పరిస్థితి గురించి రజితను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో బూడిద సదాశివ, అందె చిన్న స్వామి,మేకల కుమార్,వోద్దిరాల విజయ్ కుమార్,పులి శ్రీనివాస్,అంతగిరి సాయిలు,సుతారి శ్రీనివాస్,బూడిద బాలు,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎండీ రజాక్ ఖాన్



అక్షరవిజేత,కేసముద్రం :

కేసుముద్రం మండలలోని ముస్లిం సోదరులకు ఉర్దూ ఘర్ షాధీ ఖానా మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మస్జిద్ లో శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ అనంతరం ఉర్దూ ఘర్ షాధీ ఖానా కేసముద్రం మండల అధ్యక్షులు ఎండీ రజాక్ ఖాన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసముద్రం మండల ముస్లిం ప్రజల చిరకాల కోరిక ఉర్దూ ఘర్ షాధీ ఖానా మంజూరు చేసి రాష్ట్ర మంత్రుల ద్వారా శంకుస్థాపన చేయించిన సీఎం సలహాదారుడు వేం.నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ రావుల మురళీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేసముద్రం మండల ముస్లిం ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో మండల షాది ఖానా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలాల్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ, షాది ఖానా కమిటీ గౌరవ సలహాదారుడు షేక్ హాశం, షేక్ ముజ్జు, కేసముద్రం మస్జిద్ ఏరెహమానియా కమిటీ అధ్యక్షుడు ఎండీ రఫీ ఖాన్, ఉపాధ్యక్షుడు షేక్ అమీర్, ఎండి నయీం, కోశాధికారి ఎండి ఖలీల్, కమిటీ సభ్యులు నవాజ్, నూరుద్దీన్, హఫీజ్, ఖాసీం, మైనొద్దిన్, అంకుష్, ఇబ్రహీం, బాబా తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాల జాతరకు భక్తుల రద్దీ




అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

తెలంగాణ జాతి ఉత్సవంగా భావించే బోనాల పండుగ సందర్భంగా సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి దేవాలయం వద్ద భక్తుల రద్దీ పోటెత్తింది. బోనాల ప్రధానోత్సవానికి రెండు రోజుల ముందే భక్తులు భారీగా ఆలయాన్ని సందర్శిస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దర్శన ఏర్పాట్లు, క్యూలైన్లు, నీటి సరఫరా, అన్నదాన సేవా కేంద్రాలు, మెడికల్ హెల్ప్‌డెస్కులు ఏర్పాటుచేశారు. ఆలయ పరిసరాల్లో శానిటేషన్ ను కూడా అప్గ్రేడ్ చేశారు. ఈ కార్యక్రమానికి అనుగుణంగా హైదరాబాద్ సిటీ పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ కట్టడి, ప్రత్యేక పోలీస్ బందోబస్తు, డ్రోన్ నిఘా, సీసీ టీవీ కెమెరాల ద్వారా భద్రతా చర్యలు చేపట్టారు. మహిళా భక్తుల భద్రత కోసం ప్రత్యేకంగా మహిళా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. అలవోకగా సాగుతున్న బోనాల ఉత్సవాలను చూసి భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు రోజులూ లక్షలాది భక్తులు ఉజ్జయిని అమ్మవారి దర్శనం కోసం తరలివచ్చే అవకాశముండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

# డాక్టరేట్ సాధించిన ఇటిక్యాల యువతి బిట్ల జ్యోతి



అక్షర విజేత రాయికల్ :

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల జ్యోతి రాజనీతి శాస్త్రంలో చేసిన విశిష్ట పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ డిగ్రీ పొందారు. “దళిత్ మూమెంట్ ఇన్ తెలంగాణ %-%అన్ ఇంపాక్ట్ స్టడీ ఆన్ ఎర్స్‌వైల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్” అనే అంశంపై డా. చలమల్ల వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిపారు. పరిశోధన సమయంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పత్రాలు ప్రచురించిన జ్యోతి ప్రస్తుతం మంచిర్యాలలోని మహిళా సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె తన కుటుంబ సభ్యులు, పర్యవేక్షకుల సహకారాన్ని గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. జ్యోతికి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, బంధువులు, డ్రీమ్స్ యూత్ సభ్యులు హర్షాతిరేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# మందు పాతర పేలుడు ఘటనలో గాయపడ్డ ఆదివాసి మృతి



అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :

వెంకటాపురం మండలంలోని ఈ నెల 4 న వెదురు కోసం కర్రెగుట్టల అడవి ప్రాంతానికి వెళ్లగా అప్పటికే మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబుపై కాలు వేయడంతో ఒక్కసారిగా పేలడంతో ఆదివాసి సోయం కామయ్య. (45)కు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. రామయ్య మృతితో ముకునూరు గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com